ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాతవార్త

మంగళవారం 21, జనవరి 2025 16 పేజీలు




## రావికంపాడులో పోడు భూమి వివాదం

పోడు భూమి వంకతో హద్దులు దాటుతున్న పోడుదారులు పై ఫారెస్ట్ అధికారులు ఆగ్రహం

పోడు నరికితే కఠిన చర్యలు

6వ పేజీలో...



16నెల్ల వయసు వచ్చినా ఎదుగుదల లేని మొక్కలు



మొక్కలను ధ్వంసం చేసిన ఆధారాలు

# దగాకోర్ దిగుమతులు

## జన్యు సామర్థ్యంలేని పామాయిల్ మొక్కలు

- రేగళ్ళపాడు నర్సరీలో 3లక్షల సీడ్‌లింగ్స్ నాశనం
- వీటి విలువ రూ.2కోట్ల పైమాటే
- గిట్టని వారిని బలిచేందుకు మేకపోతు సిద్ధం
- వ్యవసాయ మంత్రి దృష్టికి వ్యవహారం
- టిఎస్ ఆయిల్‌ఫెడ్‌లో ముదురుతున్న వర్గపోరు
- స్థానిక పత్రికలకు హెడ్డాఫీస్ నుంచే ఆకాశరామన్న లీకులు
- ఈ కోస్టారికా వెరైటీకి పరిహారం తెప్పించాల్సిందే
- అంతా పత్రికలవారికే తెలుసంటూ జిఎం అసహనం
- ఇలా జరుగుతుందని ఏనాడో చెప్పిన వార్త

ప్రభాతవార్త మునుపేనాడో చెప్పింది. పామాయిల్ సీడ్‌లింగ్స్ దిగుమతుల ప్రక్రియ లోపభూయిష్టంగా ఉన్నదని. రైతులు-లేదా అధికారులు వీళ్ళందరికీ ఈ వార్త గుర్తుండే ఉంటుంది. రూ.కోట్ల ఖర్చుతో తెప్పించు కుంటున్న మొలకలకు సంబంధించి సరయిన సమయం ఇవ్వడంలేదని, కొన్ని కన్‌సైన్‌మెంట్లయితే ఆర్డరిచ్చిన నెలరోజులకే దింపేశారనే ప్రధాన అంశాన్ని ఆధారాలతో సహా బయటపెట్టాం. ఈ కథనం వెలువడి ఎన్నో నెలలు కాకముందే.,మా వార్త నిజమని ఈనాడు ధృవపడింది. సత్తుపల్లి మండలం రేగళ్ళపాడు ఆయిల్‌ఫెడ్ నర్సరీలో పెరిగిన లక్షల మొక్కలే ఈరోజున జన్యుపరమైన లోపంతో ఎదుగూబొదుగూ లేకుండా నపుంసకంగా మిగలిపోయాయి. ఇదే విషయాన్ని అందరికన్నా ముందుగా మేము బహిర్గతం చేస్తే., వాస్తవాలేమిటో కనీసం తెలుసుకోకుండా పత్రికలవాళ్ళని అడ్డగోలు గా నిందించిన "కొందరి నోళ్ళు" ఇప్పుడేం చెబుతాయో మరి. ఒకటా రెండా ఏకంగా 3లక్షల సీడ్‌లింగ్స్. విదేశీ దిగుమతి-స్వదేశీ మైంటెనెన్స్ అంతా కలిపితే రూ.2కోట్ల దాకా విలువ ఉంటుందనేది ప్రాథమిక సమాచారం. ఎందుకంటే ఇందులో ఏ ఒక్క మొక్కా అక్కరకు రాదనే వాదన నిజంగా ఆందోళనకర అంశం. అత్యంత ప్రాధాన్యతగల ఈ అంశానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి : సత్తుపల్లి-ప్రభాతవార్త

### దీన్ని కోస్టారికా నుంచి తెచ్చారు

కోస్టారికా నుంచి 16 మాసాల క్రితం 3లక్షల సీడ్‌లింగ్స్ తెచ్చి రేగళ్ళపాడు నర్సరీలో పెంచడానికి తెలంగాణా ఆయిల్‌ఫెడ్ డబ్బు ఖర్చు చేసింది. ఈ ప్రక్రియ జూలై-2023 లో మొదలయింది. తొలుత షేడ్‌నెట్ లో 3 నెల్లు ఉన్నాయి. రెండవ దశలో వాటిని బయటికి తీసి మరో ఆరు నెల్లు పెంచారు. అంటే అప్పటికి వీటి వయస్సు 9 మాసాలన్నమాట.

2వ పేజీలో...




# గ్రామ సభలను.. విజయవంతంగా నిర్వహించాలి

- ప్రజాభిప్రాయం మేరకు, ప్రజల సమ్మతితో గ్రామసభలు
- గ్రామ సభలలో సంక్షేమ పథకాలు అర్హుల పూర్తి జాబితా ప్రదర్శించాలి
- గ్రామ సభలలో సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చెయ్యాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, జనవరి 20 - ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుంచి అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా మంగళవారం నుండి 24వ తేదీ వరకు నిర్వహించు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు,తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు,




# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ
- అర్హులెవరు ఆందోళన పడవద్దు
- సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, స్థానిక 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు.

ఖమ్మం/ ఖమ్మ రూరల్, జనవరి 20

# దగాకోర్ దిగుమతులు

**(మొదటి పేజీ తరువాయి..)**

అర్థమయ్యేలా చెప్పాలంటే జూలై-2023లో మొక్కల పెంపకం మొదలయితే ఆ మరుసటి సంవత్సరం అంటే ఆగష్టు-2024 నాటికి ఈ మొక్కలకు 12 నుంచి 14 ఆకులు వచ్చి ఉండాలి. అదేవిధంగా కాండం కైవారం(చుట్టుకొలత) 25 సెంటీమీటర్లు, మొక్క ఎత్తు మీటరున్నర గా నిర్దేశించారు. ఆరోగ్యకర మొక్కల ఎదుగుదల్లో ఇవి శాస్త్రీయ ప్రమాణాలు(పారామీటర్లు). ఎవరైతే సీడ్‌లింగ్స్ మనకు ఎగుమతి చేశారో ఆ కోస్టారికా వారి స్టాండర్డ్స్ కూడా ఇవే. కానీ వయసొచ్చినా మొక్కలు ఆ ప్రమాణాలకు అనుగుణంగా ఎదగకుండా గిడసబారి కనిపిస్తుండటంతో నిర్వాహకులు కంగారు పడ్డారు. ఈ క్రమంలో నాటి ఇంచార్జి భారతి 31.07.2024 తేదీన ఎండి ఆయిల్‌ఫెడ్‌కి ఈ విషయాన్ని తెలియజేస్తూ తొలి నివేదిక పంపినట్లు తెలిసింది. ఇదే విధంగా 7,8,9,10,11, నెల్ల వాటి పెరుగుదల దశల్లోనూ సంబంధిత నిర్వాహకులు హైద్రాబాద్‌కి ఎప్పటికప్పుడు రిపోర్టులు పంపుతూనే ఉన్నారు. చేయిదాటిపోతున్నదని, కనసైన్‌మెంట్ దాదాపు ఫెయిలయిందనే అనుమానంగా ఉన్నదని ఆ నివేదికల్లో ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పటికో కదలికమొదలయింది.

ఈక్రమంలో దిద్దుబాటు చర్యలు మొదలెట్టారు. ఈ 3లక్షల సీడ్‌లింగ్స్‌ని క్షుణ్ణంగా పరిశీలించి ఇందులోనుంచి లక్షన్నర మొక్కలను సపరేట్ చేసి కొన్నిరోజులు పెంచి చూశారు. ఈ లక్షన్నర లో 80వేలు పూర్తి నపుంసకమని తేల్చి, వాటిని ముక్కలు ముక్కలు చేశారు. పోతే ఈ సెపరేషన్‌లో ఇంకా మిగిలినవి లక్షా ఇరవై వేలు. ఇందులోనూ 20వేల "కల్లింగ్" అన్నారు. అంటే దాని తెలుగు అర్థం చనిపోయాయని. తత్తిమా 50వేలు రికవరీ అయ్యాయని చెబుతున్నారు. ఈ 50 తో పాటు మరో లక్షా 50వేలున్నాయి కదా. ఇవి కలిపితే 2లక్షల స్ప్రౌట్స్. వీటి సంగతేంటో తెలుసుకునేందుకు పత్రికలవారు సోమవారం నర్సరీని పరిశీలిస్తే వీటి వయస్సు ప్రస్తుతం 16 నెల్లు. ఇంత ఈడొచ్చినా ఈ 2లక్షల సీడ్‌లింగ్స్ ఎదుగుదల ఒక క్రమపద్ధతిలో లేదు. గ్రోత్ చాలా బలహీనంగా ఉన్నది. వీటిని పొలాల్లో నాటే పరిస్థితి లేదంటూ సంబంధిత బాధ్యులే చెబుతూ, వీటన్నింటినీ అసలు రైతులకు ఇచ్చే అవకాశం లేదని తేల్చి పారేస్తున్నారు. అంటే టోటల్‌గా 3లక్షల సీడ్‌లింగ్స్ కృష్ణార్పణమన్నమాట. నర్సరీ నిర్వాహకులు ఎంతగా ప్రయత్నించినా అసలు మొక్కల్లోనే సరుకు లేనప్పుడు వాళ్ళేంచేస్తారు.

**బలిచ్చేందుకు మేకపోతు సిద్ధమా**

దిగుమతుల వ్యవహారం హెడ్డాఫీస్‌ది. సరే అక్కడి కీలక బాధ్యులు కూడా మంచే జరగాలని చూస్తారు. కానీ ఒక్కోసారి ఎన్నికోట్ల డబ్బు ఖర్చుపెట్టినా అనూహ్యంగా దుష్ఫలితాలొస్తాయి. ఆ నష్టాన్ని భర్తీ చేసుకునే మార్గాలున్నాయి. విత్తనం సరఫరా చేసిన కోస్టారికా వాళ్ళు ఎలాగూ పరిహారం ఇస్తామని అగ్రిమెంట్‌లో చెబుతారు. అది రొటీన్ ప్రక్రియే కదా.

మరి ఇంతటి నష్టానికి వాళ్లనుంచి పరిహారాన్ని రాబట్టే మార్గాలు చూడకుండా ఇందుకు కొందరిని బాధ్యుల్ని చేసి బలితీసుకునే ప్రయత్నాలేవో సాగుతున్నట్లు, హెడ్డాఫీస్ లోని ఒక వ్యక్తి నేరుగా పత్రికలకు లీకులిచ్చి, ఫెడరేషన్‌కి తలనొప్పులు తెస్తున్నట్లు ధృవపడని వార్తలు చెబుతున్నాయి.

ఈ కన్‌సయిన్‌మెంట్ జెనిటికల్ డెఫిషెన్సీ అనేందుకు తమ వద్ద ఆధారాలున్నాయని, తనిఖీ అధికారులు లాగ్‌బుక్‌లో ఇచ్చిన ఎంట్రీలు, ఎప్పటికప్పుడు మొక్కల పరిస్థితిపై తాము పంపిన నివేదికలన్నీ తమ చేతుల్లో పెట్టుకున్నామని, సంబంధంలేని దాన్ని రుద్ది ఇబ్బందులు పెడితే., విషయాన్ని నేరుగా వ్యవసాయ మంత్రికే నివేదించి న్యాయం కోరతామని కొందరు ప్రబాతవార్త వద్ద వ్యాఖ్యానించారు.

**అంతా పత్రికలవారికే తెలుసు : జిఎం సుధాకర్‌రెడ్డి**

ఈ వ్యవహారంపై ప్రభాతవార్త తెలంగాణా ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డిని వివరాలిడిగేందుకు ఫోన్‌ద్వారా ప్రయత్నించగా., ఆయన చాలా సింపుల్‌గా "అన్నీ మీ పత్రికలవారికే తెలియాలి" అన్నారు. అంతే కాకుండా ఏమీ ప్రాబ్లమ్ లేదని ఓ మాటా., సంబంధిత నిపుణులు తనిఖీచేసి ధృవీకరణలు పూర్తిచేశారని మరో మాటా మాట్లాడారు. దీన్నిబట్టి చూస్తే లోపల గట్టి వ్యవహారమే నలుగుతున్నట్లు బోధపడుతుంది.

# గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

సంబంధిత అధికారులతో గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామసభల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రేపటినుండి నిర్వహించు గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణ ఈ వార్డులో ఏ రోజు గ్రామ సభలో నిర్వహించేది ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు టెంట్లు, మైక్ సెట్ లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజల సమ్మతితో గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామసభలు నిర్వహించు గ్రామపంచాయతీ సెక్రటరీలకు తగిన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో సంక్షేమ పథకాల పట్ల ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలన్నారు. గ్రామ సభలకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల పూర్తి జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని అన్నారు. చాలా సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డ్ దరఖాస్తులు మరియు ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు గాను విడుదల చేసిన అర్హుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందుతుందని, జాబితాలో పేరు రాని అర్హుల వద్దనుండి దరఖాస్తులను తీసుకునేందుకు వీలుగా గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా మరియు మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను కూడా గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. చిట్ట చివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తుల వివరాలను, మరియు గ్రామసభ తీర్మానాలను నిర్దేశిత పట్టిక ద్వారా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి, ఏవో రమాదేవి మరియు వ్యవసాయ శాఖ ఏ డి లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

*నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త*

కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన వేపూరి తిరుపమ్మ సుదీర్ ను నడిగూడెం మండలం చెందిన పలువురు నాయకులు పెద్దలు యువకులు కలిసి సోమవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుడిగా నీతి నిజాయితీగా పార్టీ కోసం కార్యకర్తల కోసం కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ గుర్తించి పదవి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు రైతుల సమస్యలు పరిష్కరించి ప్రజలకు మరింత సేవ చేసి పార్టీకి గ్రామానికి మండలానికి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు అందరికీ అందుబాటులో ఉండి పార్టీ కోసం ప్రజల కోసం కష్టపడ్డ నిరుపేద కార్యకర్త ను గుర్తించి చైర్మన్ పదవిని ఇచ్చిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు చైర్మన్ తిరుపతమ్మ సుదీర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి పదవి ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి ధన్యవాదాలు తెలిపారు అందరి సహ కారంతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్



పగడాల ప్రభాకర్ పద్మ ఎక్స్ వైస్ ఎంపీపీ బడేటి వెంకన్న సీనియర్ నాయకులు దేవ బత్తిని రమేష్ కాసాని పాలడుగు ప్రసాద్ అర్జున్ రావు ఉపేదర్ పుల్లయ్య కాసాని విమల వెంకన్న చలపతి రాంరెడ్డి వేంకటేశ్వర్లు వెంకన్న బాణాల నాగరాజు శివలింగం శివకృష్ణ రాము భారీ వెంకన్న అబ్బిరెడ్డి శ్రీను మురళి తిరుమలి తదితరులు ఉన్నారు.



# ఎస్సి గురుకులంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలి

**తిరుమల పాలెం గురుకుల విద్యాలయంకు తాళం వేయడంపై పిడిఎస్ యు ఆందోళన**

**అధికారులకు పిడిఎస్ వినతి**

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 20, ప్రభాతవార్త:**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న తిరుమలయ పాలెం సోషల్ వెల్ఫేర్ స్కూల్/కాలేజీలో విద్యార్థులు సంక్రాతి సెలవలు ముగించుకొని గురుకులకు వస్తున్నా విద్యార్థులను గురుకుల లోపలికి రాకుండా గేట్ కు తాళం వేయడాన్ని ప్రోగ్రెస్సివ్ డెమోక్రట్ స్టూడెంట్స్ యూనిటీ తీవ్రంగా ఖండిస్తుందని పి. డి. ఎస్. యూ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం నగర పరిధిలోని పుట్ట కోట వద్ద ఉన్న తిరుమలయ పాలెం కు చెందిన ఎస్సి గురుకుల కు పెండింగ్ లో ఉన్న బిల్డింగ్ అద్దె కోసం బిల్డింగ్ యాజమాన్యం గురుకులకు తాళాలు వేయడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారాని పి. డి. యస్. యూ ఖమ్మం డివిజన్ కమిటీ తెలిసిన వెంటనే బృందంగా వస్తి గృహాన్ని విసిట్ చేసి తక్షణమే సోషల్ వెల్ఫేర్ గేటులకు వేసిన తాళాలు తీసివేయాలని , గురుకులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జోనల్ జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పి. డి. యస్.యూ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి. డి. యస్.యూ ఖమ్మం నగర అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ... విద్యార్థులు రెండ్రోజులకోసారి స్నానాలు చేస్తున్నామని, సుమారు 600 మంది విద్యార్థులకు కేవలం 15 బాత్రులు మాత్రమే ఉన్నాయని జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లన్నింటికీ సొంత భవనాలు లేవు. ఉన్న సొంత భవనాలు ఉన్నచోట అవన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. కనీస మౌలిక సదుపాయాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం లేదు విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరి స్థితులు ఏర్పడ్డాయి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వర్షాకాలంలో హాస్టల్ భవనాల్లోకి నీరు చేరడం, నిద్రించే గదుల్లో పై పెచ్చులు ఊడిపడుతున్నాయి. క్లాస్ రూంల్లోకి సైతం నీరు చేరుతోంది. చాలా హాస్టల్లో టాయిలెట్ల సౌకర్యం నామమాత్రంగానే ఉన్నాయి వర్ష ప్రభావంతో నెర్రెలు బారిన గోడలకు నీటి చెమ్మ వస్తోంది. దీన్ని వెంటనే నియంత్రించకపోతే కరెంటు షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం పొంచి ఉంటోంది. ప్రభుత్వం వెంటనే సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలపై దృష్టిసారించి సొంత భవనాలను మంజూరు చేయాలని తిరుమల పాలెం గురుకుల లో నెలకొన్న సమస్య లు పరిష్కారం చేయాలనీ లేని పక్షంలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ ఖమ్మం డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయకులు అశోక్. వెంకటేష్ శ్రీనివాస్. వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పగడ్బందీగా గ్రామసభలు నిర్వహించాలి

*నడిగూడెం, జనవరి 20, ప్రభాతవార్త*

ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలను తగిన ఏర్పాట్లను చేసి పకడ్బందీగా నిర్వహించాలని కోదాడ ఆర్డీవో సూర్య నారాయణ అన్నారు. గ్రామసభల నిర్వహణపై మండల స్పెషల్ ఆఫీసర్, డీఎఫ్ఓ సతీష్ కుమార్ తో కలసి మండల అధికారులతో నడిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జాబితాలను ప్రకటించి గ్రామసభల ఆమోదం అభ్యంతరాలు వస్తే స్వీక రించాలన్నారు. సమీక్షలలో తహశీల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఏవో దేవప్రసాద్, ఎంపీఓ విజయలక్ష్మి, జిపి స్పెషలాఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఏ ఒక్కరూ అధైర్యపడొద్దు..
## ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు
## నిరంతర ప్రక్రియగా అర్హుల ఎంపిక
## తహసీల్దార్ కరుణ శ్రీ

**కూసుమంచి, జనవరి 20 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తహసీల్దార్ కరుణ శ్రీ తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల అమలుకోసం అర్హులను గుర్తించేందుకు సర్వే బృదాలు ఇప్పటికే ఇంటింటికీ తిరిగారని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రత్యేక యాప్ ద్వారా పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికే ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో 41340 ఎకరాల భూమిని, 20824 మందిరైతులను రైతుభరోసాకు గుర్తించామని, సుమారు 330 ఎకరాల 33గుంటల భూమిని సాగుకు యోగ్యంకాని భూమిని గుర్తించామని తెలిపారు. రేషన్ కార్డుల జారీలో 1488 ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని, 2531మంది మీసేవ నుంచి దరఖాస్తు చేసుకున్న వారు మండల వ్యాప్తంగా ఉన్నారని వారందని జాబితా ఆయా పంచాయతీల బాధ్యులకు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఇంకా రేషన్ కార్డులకోసం, చేర్పింపులు, తొలగింపుల కోసం అవకాశం ఉందని అందుకు నేటినుంచి మండలవ్యాప్తంగా నిర్వహించనున్న గ్రామసభలలో నేరుగా దరఖాస్తులు అందజేయాలని సూచించారు. గ్రామసభలలో సర్వే ప్రకారం లబ్ధిదారుల ప్రాథమిక జాబితా ప్రదర్శించడం జరుగుతుందని అభ్యంతరాలు స్వీకరణ, మిస్ అయినవారినుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఇప్పటికైనా గ్రామాలలో ఎవరైనా అర్హులు ఇంకా దరఖాస్తు చేయకుండా ఉంటే ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో దరఖాస్తు చేయాలని సూచించారు. ఇట్టి దరఖాస్తులను పరిశీలన చేసి అర్హులకు లబ్ధిచేకూరుస్తామని ఈ సందర్భంగా తహసీల్దార్ మండలప్రజలకు హామీ ఇచ్చారు.

# అర్హుల ఎంపికలో గ్రామస్థాయి అధికారులదే కీలకపాత్ర



**కూసుమంచి, జనవరి 20 (ప్రభాతవార్త) :**

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేయడంలో గ్రామస్థాయి అధికారులదే కీలకపాత్ర అని మండల ప్రత్యేకాధికారి శ్రీలత పేర్కొన్నారు. సోమవారం కూసుమంచి మండలపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల ప్రత్యేకాధికారులు, గ్రామకార్యదర్శులతో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలో సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికలో పంచాయతీ కార్యదర్శులు ప్రధాన పాత్ర పోషించాలని, ఏఒక్క అనర్హుడికి అవి దక్కకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. 21నుంచి 24 వరకు జరగనున్న గ్రామసభలలో లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుని వ్యవరహరించాలని కోరారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోని అర్హులు ఉంటే వారి దరఖాస్తులు కూడా గ్రామసభలలో స్వీకరించేందుకు ప్రభుత్వ అవకాశం ఇచ్చిందని అందుకు వారిని సమాయత్తం చేయాలని కోరారు. అక్కడ కూడా దరఖాస్తు చేయనివారు ఉంటే మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కేంద్రాలలో దరఖాస్తు చేసుకునేలా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కరుణ శ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో రాంచర్‌రావు, ఏవో వాణి, ఏపీవో అప్పారావు, ఏఈవోలు, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్‌లు, అన్ని పంచాయతీల కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను అమలు చేయాలి: సిపిఎం



**వైరా, జనవరి20,ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో నివసిస్తున్న అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఉపాధి కార్మికులకు రూ.12వేలు స్కీం అందజేయాలని మున్సిపాల్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఆతీనమయ భరోసా పథకం క్రింద ఉపాధి హామీ కార్డులు లేని పేదలందరికి రూ.12వేలు నగదు వర్తింపజేయాలని, పేదలకు రేషన్‌కార్డులు, ఇళ్ళ స్థలాలు అందజేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీ పథకాలను అమలు చేయాలని కోరారు. మున్సిపాలిటీల్లో కార్పొరేన్‌లో ఉపాధికార్డులు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని కోరారు. రేపటి నుంచి జరిగే గ్రామసభలో వార్డులవారీగా ఉపాధిహామీ కార్మికులను గుర్తించాలని కోరారు. అనంతరం మున్సిపాల్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌కు సిపిఎం పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ హామీ ఇచ్చారు. ౕ

# సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలి

**కారేపల్లి జనవరి 20 ప్రభాతవార్త:**

పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం కారేపల్లి ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. గిరిజనేతరులు, గిరిజనులు భూమి పట్టాబుక్, హక్కుపత్రాలు లేకుండానే వందలాది ఎకరాలలో పంటలు సాగు చేస్తున్నారని వారికి బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు అందటం లేదని వినతిలో తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు మాట్లాడుతూ భూమి ఉండి పాస్ బుక్‌లు, హక్కు పత్రాలు లేని రైతుల వివరాలు సర్వే చేసి వారికి రైతు భరోసా ఇవ్వటం న్యాయమన్నారు. పోడు సాగు చేస్తున్న పేదలకు హక్కు కల్పిస్తామని ప్రభుత్వం గిరిజన గిరిజనేతర పేదల పోడును సర్వే చేసిందన్నారు. దాని ఆధారంగా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలని కోరారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. గ్రామసభలలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులను పారదర్శకంగా ఎంపిక జరిగేలా చర్యలు తీసుకోవాలి అధికారులను కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, రేగళ్ల మంగయ్య తదితరలు పాల్గొన్నారు. ధాకర్, తోట నాగేశ్వరరావు, మచ్చా మణి, నిరుపేదలు పాల్గొన్నారు.

# విజయ్‌రెడ్డి మరణం తీరనిలోటు..

**కూసుమంచి, జనవరి 20 (ప్రభాతవార్త) :**



ఇటీవల కూసుమంచి మండలకేంద్రంలో క్రికెట్ ఆడుతూ హఠాణ్మరణం పాలైన తవ్వాసి విజయ్‌రెడ్డి మరణం తీరని లోటని సామాజిక సేవకుడు దాసోజు రవీంధ్రనాథ్ ఠాగూర్ అన్నారు. సోమవారం విజయ్‌రెడ్డి దినకర్మ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ విజయ్ మరణం కలచివేసిందని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఎంతో భవిష్యత్ ఉన్న నవయువకుడు విజయ్‌రెడ్డి ఆకస్మికమరణం కుటుంబానికి పూడ్చలేని లోటని విచారం వ్యక్తంచేశారు. అనంతరం విజయ్‌రెడ్డి కుటుంబసభ్యులను ఓదార్చి, అధైర్య పడొద్దని అండగా ఉంటామని విజయ్‌రెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో విజయ్‌రెడ్డి ప్రాణస్నేహితులు వేముల సాయి, వంగాల ఉపేందర్, ఆళ్లగడప సాగర్, రంజిత్‌రెడ్డి, గోవింద అశోక్, వెంకట్, వెంకటేశ్, బోగి శ్రీకాంత్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఉపాధ్యాయుని పై దాడికి నల్ల బ్యాడ్జీలతో నిరసన

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాములుపై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల పక్షాన సోమవారం జడ్పిహెచ్ఎస్ సులానగర్ పాఠశాలలో నిరసన కార్యక్రమాన్ని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సంధర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షులు జి మోతిలాల్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు సమాజంలో మార్గదర్శకులుగా ఉంటారని విద్యార్థులకు విద్యాభివృద్ధిలో కృషి చేస్తూ ఉంటారని, సమాజంలోని రుగ్మతలను నిర్మూలించుటలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు టీ రవీందర్, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి,బి రమేష్ బాబు, మండల ఉపాధ్యక్షులు ఎం రమణ,నాయకులు సిహెచ్ మురళీధర్ రావు ,వెంకట్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవదాసు,బాలు, స్వరూప,దీప , శ్రీ లక్ష్మీ, పాల్గొన్నారు

## టిప్పర్ డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి.



**..టేకులపల్లి ,ప్రభాతవార్త:**


టిప్పర్ డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని బోర్డు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓసి లో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా వాహనాలు నడిపే వారికి సోమవారం సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... లారీ డ్రైవర్ అందరూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, బొగ్గు అధికంగా లోడింగ్ చేయకూడదని, మూలమలుపులో జాగ్రత్తలు వహించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు ఎలా పాటించాలని కల్పించారు.

## ప్రొఫెసర్ హరగోపాల్, గడ్డం లక్ష్మణ్ అరెస్ట్ అప్రజాస్వామికం...



**ఇల్లందు ,అర్బన్ జనవరి 20, ప్రభాతవార్త:**

నాగర్ కర్నూల్ జిల్లా మైలారం గ్రామంలో గుట్టలు ధ్వంసం చేయడానికి వ్యతిరేకంగా గ్రామస్తులు చేపట్టిన రిలేనిరహార దీక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం అమలుచేస్తున్న నిర్భంధంలో భాగంగా దీక్ష ప్రారంభానికి వెళుతున్న ప్రొఫెసర్ హరగోపాల్,గడ్డం లక్ష్మణ్ లను వెల్దండ పోలీసులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ సోమవారం ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు..... గుట్టలవిధ్వంసంతో మైలారం గ్రామ ప్రజలు జీవించేహక్కు ప్రమాదంలో పడుతుందని,శాస్త్రవేత్తలు చెబుతున్న కానీ ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని విమర్శించారు.మైనింగ్ కి సంభందించి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మైనింగ్ చేయడానికి వీలు లేదు అని చట్టాలు చెబుతున్నప్పటికీ ప్రభుత్వం విధ్వంసానికి పాల్పడుతుందన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన అప్రజా స్వామిక విధానాలనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు.తక్షణమే అరెస్ట్ చేసిన వారిని భేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొక్కు సారంగపాణి,జె. సీతారామయ్య,పివైఎల్ జిల్లా అధ్యక్షులు చింతా నరసింహారావు, నాయకులు అటికం శేఖర్, పూనెం కోటయ్య,రాంబాబు పాల్గొన్నారు.




# ఏరియా హాస్పటల్ శానిటేషన్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

## -సిఐటియు ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో రాహుల్‌కు వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్ సెక్యూరిటీ ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సుమారు 100 మంది కార్మికుల కు గత ఐదు నెలలు గా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సోమవారం ఐటీడీఏ ప్రజా దర్బార్ లో పీవో రాహుల్ కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అనేకమార్లు సూపరింటెండెంట్, డిసిహెచ్ ,పిఒ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం



రోజున అలాగే సంక్రాంతి పండగ సందర్భంగా కూడా వేతనాలు లేక కనీసం పిల్లలకు బట్టలు కొనుక్కొని పండగ జరుపుకునే పరిస్థితి లేకపోయిందని వాపోయారు. కార్మికులు పండగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి కాంట్రాక్టర్ కల్పించారని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొప్పలు చెబుతూ అన్ని సమస్యలకు మేము పరిష్కారం చేస్తామని అందరి బకాయిలకు మేము డబ్బులు చెల్లిస్తామని బూటకపు వాగ్దానాలు చేస్తూ కార్మికులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికుల వేతనాలు మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో జరిగే పరిణామాలకి ప్రభుత్వం మరియు అధికారుల బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్మికుల వినతి పత్రాన్ని స్వీకరించిన ఐటిడిఏ పిఒ బి రాహుల్ మాట్లాడుతూ కార్మికుల వేతనాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రస్తుత కాంట్రాక్టు ఏజెన్సీ ని రద్దుచేసి త్వరలోనే కొత్త వారిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. సిఐటియు నాయకులు నాగరాజు, హాస్పిటల్ యూనియన్ కార్మికులు రమ ,వెంకటరమణ, కుమారి, సరిత, మెహబూబ్, రమణ, కుమారి లు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## -పట్టణ ఎస్సై విజయలక్ష్మి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ప్రజలు, విద్యార్థులు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని భద్రాచలం టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం అసిస్టెంట్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఎస్సై విజయలక్ష్మి తమ సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం, బైక్ పైన స్టంట్ లువంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. విద్యార్థినులు సెల్ ఫోన్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, సమాచారాన్ని ఎంత వరకు మాధ్యమాల్లో షేర్ చెయ్యాలని అన్నారు. అదేవిధంగా లిమిటేషన్స్ గురించి, డిజిటల్ అరెస్టు గురించి వివరించారు. ఎస్సై వెంట పోలీసు సిబ్బంది, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లైఫ్ సర్టిఫికెట్ క్యాంప్ వినియోగించుకోండి

## -టీఎస్‌జీఆర్ఈఏ అధ్యక్షుడు జి.భూషణ్ రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పెన్షనర్ల భవన్ నందు తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం భద్రాచలం యూనిట్ల ఆధ్వర్యంలో లైఫ్ సర్టిఫికెట్ క్యాంప్‌ను సోమవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్‌జీఆర్ఈఏ అధ్యక్షుడు జి.భూషణ్ రావు మాట్లాడుతూ ... ఈ సర్టిఫికెట్ డిజిటల్ విధానం ద్వారా ఫేస్, బయోమెట్రిక్ అతంటికేషన్ విధానంలో మీసేవ టిఎఫ్ పోలియో, జీవన ప్రమాణం ద్వారా సదరు పెన్షనర్ దారులకు లైఫ్ సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని, క్యాంపు సుమారు ఈనెల 31 వరకు కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుంచి నుంచి 1.గంట వరకు నిర్వహించబడునని తెలియజేశారు. కావున పెన్షన్‌దారులు క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాక సదరు పెన్షన్‌దారులు ఎవరైనా అనారోగ్యంగా ఉండి కదలలేని పరిస్థితుల్లో ఉంటే వారి వివరాలు సంఘం వారికి తెలిపినట్లయితే లైఫ్ సర్టిఫికెట్ అథెంటిఫికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జీఆర్ఈ కార్యదర్శి జి వెంకన్న, కోశాధికారి ఎస్.హనుమంతరావు, ఉపాధ్యక్షులు రామచంద్రరావు, జీవి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె మాణిక్య కుమారి,పబ్లిసిటీ సెక్రెటరీ జి. తులసి దాస్ శేఖర్, సిహెచ్ నరసింహులు మరియు పెన్షన్ దారులు పాల్గొన్నారు.



# తుక్కుగూడ హెచ్‌ఎంపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై డిసెంబర్ 23 న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారు. హెచ్ఎం కంబాలపల్లి రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లు ఈనెల 20న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్రంలోని 23 ఉపాధ్యాయ సంఘాలు పిలుపు ఇచ్చిన సందర్భంగా భద్రాచలం పట్టణంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి కె.బాబురావు, ఈ.ప్రకాష్ రావు, ఉపాధ్యాయులు, రఘునందన్ సింగ్, సుభద్రా, టీచర్లు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీలో 10 కుటుంబాలు చేరిక

చర్ల, ప్రభాతవార్త :



బహుజన్ వాద రాజకీయాలు మాత్రమే ఈ దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చెందించగలవని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. సోమవారం బిఎస్పీ చర్ల మండల ప్రధాన కార్యదర్శి కొండా కౌశిక్ ఆధ్వర్యంలో లింగాపురం గ్రామానికి చెందిన పది కుటుంబాలు బహుజన్ సమాజ్ పార్టీ లో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు నెరవేర్చడానికి బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాయావతి ఆధ్వర్యంలో కృషిచేస్తోందని,బహుజనులకు జనాభా ప్రాతిపదికన విద్యా,ఉద్యోగ,ఉపాధి,రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు కల్పించేందుకు రాజకీయ అధికారం అవసరం అవుతుందని,అందుకు ఎస్సీ, బిసి,ఎస్టీ,మత మైనారిటీ వర్గాలు ఐక్యంగా బిఎస్పీ ని రాజకీయంగా బలపర్చేందుకు పార్టీ లోకి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ తదితర బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ హెచ్‌ఎంపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై డిసెంబర్ 23 న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనపై జనవరి 12న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన హైదరాబాదులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని దాడులకు పాల్పడ్డ వారి పైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలు పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరన వ్యక్తం చేశారు. వివిధ సందర్భాల్లో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించారు. హెచ్ఎం కంబాలపల్లి రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లు ఈనెల 20న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్రంలోని 23 ఉపాధ్యాయ సంఘాలు పిలుపు ఇచ్చిన సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు,టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి బీ.రవి, టీపీటీఎఫ్ కమిటీ కన్వీనర్ ఏ. రామచంద్ర ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు టి. వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుంజా రామచిట్టికు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండలం మారేడుబాక గ్రామానికి చెందిన కుంజా రామచిట్టి ఇటీవల పరమ పదించిన సందర్భంగా సోమవారం జరిగిన దశదిన కర్మల కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యుడు డా.తెల్లం వెంకటరావు హాజరయ్యారు. రామచిట్టి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామప్రజలు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాబివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తా:కూనంనేని

**- రూ.4.42 కోట్ల అబివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

*కొత్తగూడెం, జనవరి 20 - ప్రభాతవార్త:* కొత్తగూడెం పట్టణ సమగ్రాభివృద్ధికి, ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని పది వార్డుల్లో రూ.4.42కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న 31 అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడారు... ఈ నెల 26న మున్సిపల్ పాలకవర్గం పాలనాకాలం ముగుస్తుండటంతో వారి సేవలకు గుర్తింపు తెచ్చేందుకు ముమ్మరంగా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నామని, వారం రోజుల వ్యవధిలోనే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లు,





డ్రైన్లు, వార్డు ప్రధాన రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, ఎంపవర్మెంట్ సెంటర్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, ప్రధాన రహదారిలో పార్కింగ్ స్థలాలు, సెంట్రల్ లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాటుపై చర్యలు చేపట్టామని, త్వరలో నగరంగా ఆవిష్కరించబడుతున్న కొత్తగూడెంను అభివృద్ధి, సౌకర్యాల కల్పనలో ప్రధాన నగరాల సరసన చేరుస్తామన్నారు. శంకుస్థాపన పూర్తయిన అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టేందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఎలాంటి అవినీతి జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, అనిల్, పరమేష్ యాదవ్, లక్ష్మణ్, నేరెళ్ళ సమైక్య, కోలాపూరి ధర్మరాజు, కె సుజాత, భీమా శ్రీవల్లి, బండి నర్సింహారావు, దుర్గ, భూక్యా శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, జి వీరాస్వామి, కందుల భాస్కర్, మునిగడప వెంకటేశ్వర్ రావు, పిడుగు శ్రీనివాస్, ముడెత్తుల శ్రీనివాస్, విజయ్, పద్మ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, యూసుఫ్, ఫహీమ్, సుధాకర్, జహీర్, వుల్లోజు వెంకట్, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## నేటి వరకు 3.50 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు



*పాల్వంచ టౌన్, జనవరి 20 - ప్రభాతవార్త:* జిల్లా కేంద్ర సహకార మార్కెటింగ్ శాఖా (డీసీఎంఎస్) ద్వారా నేటి వరకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో సుమారు 99 కోట్ల విలువ గల 3,50,000 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేశామని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో సోమవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలోని 29 సెంటర్ల ద్వారా 2.56 లక్షల క్వింటాళ్ళు, భద్రాద్రి జిల్లాలోని 11 సెంటర్ల ద్వారా 94 వేల క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని డీసీఎంఎస్ ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. త్వరలో కొనుగోలు కేంద్రాలను నిలిపివేయనున్నామన్నారు. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల రైతులు డీసీఎంఎస్ ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ సమావేశంలో పాలకవర్గం సభ్యులు వరుచూరి రవికుమార్, జక్కుల లక్ష్మయ్య, కుంచపు వెంకటేశ్వర్లు, తోళ్ల కోటయ్య, మారుతీ ఏటయ్య, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# వారసులకు కారుణ్య నియామక పత్రాలు అందజేత

*రుద్రంపూర్, జనవరి 20 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ మరియు మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలేం రాజు కారుణ్య నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మన సంస్థ సి ఎండి ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాలను జరుగుతున్నవి ప్రస్తుతం ఈ నెలలో "08" మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని రానున్న





కాలంలో విద్యార్థులకు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి ఈరోజు వరకు కొత్తగూడెం ఏరియాలో 622 మందికి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు మరీ ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగమును పొందిన వారసులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞులై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జీఎం జి.వి కోటిరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం. మురళి, యూనియన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది మరియు ఉద్యోగ నియామక పత్రాలు అందుకొనుట కొరకు వచ్చిన అభ్యర్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను తక్షణమే చెల్లించాలి

*జూలూరుపాడు, జనవరి 20 - ప్రభాతవార్త:*



ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా జూలూరుపాడు ప్రభాతవార్త: మండలంలో పెండింగులో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లుల తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారంఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ మండల కార్యదర్శి చాంద్ పాషా మాట్లాడుతూ... కోడిగుడ్లను ప్రభుత్వం ఐదు రూపాయలు చెల్లిస్తుంటే మధ్యాహ్నం భోజన కార్మికులు ఎనిమిది రూపాయల కొనుగోలు చేసి వంట ఏజెన్సీ నిర్వహిస్తున్నారని అన్నారు నెలసరి వేతనాలు అందక బిల్లులు సకాలంలో రాక అప్పులతో ఏజెన్సీలు నిర్వహిస్తున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి మెనూ చార్జీలు 25 రూపాయలు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నెలకు కనీస వేతనం పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు , పెండింగ్లో ఉన్న కోడిగుడ్ల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు, మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, మధ్యాహ్నం భోజన కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముదిగొండ లక్ష్మీ, గడల మంగమ్మ, సత్యవతి రజిని పద్మ సుశీల రాణి సుభద్ర నిర్మల లలిత, తదితరులు పాల్గొన్నారు

## అక్రమ అరెస్ట్ ను ఖండించండి

*పాల్వంచ టౌన్, జనవరి 20 - ప్రభాతవార్త:* నాగర్ కర్నూల్ జిల్లా మైలారం గ్రామంలో గుట్ట ధ్వంసం చేయడానికి



వ్యతిరేకంగా గ్రామస్తులు చేపట్టిన రిలేనిరహార దీక్షలకు మద్దతుగా సంఘీభావం తెలపడానికి వెళుతున్న ప్రొఫెసర్ హరగోపాల్, గడ్డం లక్ష్మణ్‌లను వెల్దండ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని పౌరహక్కుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎస్. ఉపేందర్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పర్యావరణ విధ్వంసం ఆపాలని మైలారం అడవిగుట్ట త్రవ్వకాలు నిలిపివేయాలని గ్రామ ప్రజల జీవించేహక్కు ప్రమోదంలో పడుతుందని, శాస్త్రవేత్తలు చెబుతున్న కానీ ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది. మైనింగ్ కి సంభదించిన ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మైనింగ్ చేయడానికి వీలు లేదు అని చట్టాలు చెబుతున్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంఎల్ఏ వంశీకృష్ణ లు కలిసి అక్రమానికి పాల్పడుతున్నారు. అంతేకాక ప్రాజెయభద్దంగా నిరాహారదీక్ష చేయాలని అనుకున్న గ్రామస్తులను, హరగోపాల్,లక్ష్మణ్ గడ్డం లను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నాం, వెంటనే అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ లో విద్యుత్ స్తంబింప చేస్తాం




*పాల్వంచ టౌన్, జనవరి 20 - ప్రభాతవార్త:* ఆర్టిజన్ కార్మికుల కనవర్షన్ కోసం రాష్ట్ర స్థాయిలో జరుతున్న 5 రోజుల రిలే నిరాహార దీక్షలను కేటీపిఎస్ గేట్ ఎదుట నరాటి ప్రసాద్, జేఏసీ కన్వీనర్ వజీర్‌లు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగం లో జెన్కో, ట్రాన్స్ కో, లో పనిచేస్తున్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికుల ను కనవర్షన్ చెయ్యాలి అని కోరుతూ రాష్ట్రముల్తో జనవరి 20 నుండి 25 వరకు రిలే నిరాహార దిక్షలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు దీక్షలో ఉన్న కార్మికులకు పూల దండ లు వేసి ప్రారంభం చేశారు, నరాటి ప్రసాద్, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎండీ వజీర్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వం లో సీఎం కెసిఆర్ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న 20 వేల మంది కార్మికుల ను కనవర్షన్ చేయకుండా ఆర్టిజన్ అని ముద్దు పేరు తో అన్యాయం చేశారు అని అన్నారు. ఆర్టిజన్ అని జిఓ వలన కార్మికుల ఉనికి ప్రశ్నర్ధకంలో ఉన్నది అని జీవితం మొత్తం రెగ్యులర్ కాకుండా వెట్టి చాకిరి చేస్తూ సమిధులు కావాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు, చట్ట ప్రకారం 5ఏళ్ళు పూర్తి సర్వీస్ చేసిన కార్మికులను ఇంక్రిమెంట్, గ్రేడ్ ప్రమోషన్, ఇవ్వాలని కానీ 10 ఏళ్ళు దాటినా పదోన్నతి లేదు అని కార్మికుల చే వెట్టి చాకిరీ, శ్రమ దోపిడీ ని ప్రభుత్వం చట్ట బద్దం చేశారు అని అన్నారు, తక్షణం అందరికి కనవర్షన్ చెయ్యాలి అని కెసిఆర్ చేసిన మోసం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కనవర్షన్ చేయాలి అని లేని చో తెలంగాణ మొత్తం విద్యుత్ సరఫరా స్తంబింప చేస్తాం అని ప్రభుత్వం ను హెచ్చరించారు.

# రావికంపాడులో పోడు భూమి వివాదం

## పోడు భూమి వంకతో హద్దులు దాటుతున్న పోడుదారులపై ఫారెస్ట్ అధికారులు ఆగ్రహం

### పోడు నరికితే కఠిన చర్యలు

### తప్పవు ఎఫ్డిఓ కోటేశ్వరావు

చంద్రుగొండ ప్రభాతవార్త

మండలంలోని పోడు భూమి వివాదం మళ్లీ మొదలైంది మండల పరిధిలోని రావికంపాడు గ్రామనికి చెందిన కొందరుకు గత ప్రభుత్వం పోడు పట్టాలు ఇచ్చి నారు ఇచ్చిన పోడు భూములు దాటి అడవులను ఆక్రమించుకో వద్దంటూ ఆదేశాలు జారీ చేసినారు ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హుకుం జారీ చేసిన దానికి విరుద్ధంగా రావికంపాడు గ్రామానికి చెందిన కొందరు ఇచ్చిన పోడి పట్టా భూములు కాకుండా ఫారెస్ట్ భూములను ఆక్రమించుకునే అందుకు కొందరు ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ఫారెస్ట్ అధికారులు తమ ఫారెస్ట్ చుట్టూ ట్రంచ్ కొట్టే పనిలో గత నెల రోజుల నుండి నిమగ్నమైనారు సోమవారం రావికంపాడు గ్రామానికి చెందిన



కొందరు పోడు రైతులు తమ పోడు పట్టా భూములలో ట్రంచ్ కొడుతున్నారు అంటూ ఫారెస్ట్ అధికారులకు ట్రంచ్ కొడుతున్న యంత్రాలను పోడు కొందరు సాగుదారులు అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం మొదలైంది దీంతో ఎఫ్ఆర్ఓ ఎల్లయ్య ఉన్నత అధికారి అయిన ఎఫ్డిఓ కోటేశ్వరరావు కు సమాచారం ఇవ్వడంతో స్థానిక ఎస్సై మరియు పోలీస్ సహకారంతో అక్కడికి ఎఫ్డిఓ అక్కడికి చేరుకొని పోడు సాగుదారులతో చర్చించనారు పట్టాలు ఇచ్చిన భూముల్లో కందకం తవ్వడం లేదని ఏదైనా సమస్య ఉంటే కోర్టుకి వెళ్ళండి కానీ ఈ



విధంగా ప్రభుత్వ పనులను అడ్డుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎఫ్డిఓ పోడు సాగు దారులను హెచ్చరించినారు దీంతో పోడుదారులు వెనక్కి తగ్గినారు దీంతో తమ పనులు యధావిధిగా కొనసాగించుకుంటున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు ఇదే విషయంపై వివరణ కోరగా అక్కు పత్రాలు పొందిన కొందరు అడివి భూముల్లోకి చొచ్చుకు వచ్చి ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని దాన్ని అడ్డుకున్నామని ఆయన తెలిపారు పోడు పట్టాల వంకతో ఎవరైనా ... ఎంతటి వారైనా ఫారెస్ట్ భూములను ఆక్రమించుకుంటే ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

# ప్రధానోపాధ్యాయుడిపై దాడిని ఖండించండి

ఆళ్లపల్లి జనవరి 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాలు పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంభాలపల్లి రాములు పై డిసెంబర్ 23న కొందరు దుండగులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూక దాడికి పాల్పడటం పై సోమవారం ఉపాధ్యాయ సంఘాల పిలుపుమేరకు ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలను ధరించి దాడులకు పాల్పడ్డ వారిపై చట్టారిత్య చర్యలు తీసుకోవాలని ఎంఈఓ శాంతారావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలు పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లాలో ప్రధానోపాధ్యాయుడు రాములు పై దాడి చేసిన దుండగులు పై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే ఉపాధ్యాయులకు రక్షణ కరువవుతుందని సోమవారం పాఠశాలలకు విధులకు హాజరైన ఉపాధ్యాయులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారని వారన్నారు. జనవరి12న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిద ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని దాడులకు పాల్పడ్డ వారిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారని వారన్నారు. ఇదే కాకుండా రాష్ట్రంలో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను



ముక్తకంఠంతో ఖండించాలని ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని పాఠశాలలను కుల మత వర్గ రహిత కేంద్రాలుగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు యుటిఎఫ్ మండల నాయకులు పిఆర్ టీయు మండల నాయకులు ఉపాధ్యాయులు వీరన్న కోటేశ్వరి మండల విద్యా వనరుల సిబ్బంది సర్వే ష్ రామయ్య చైతన్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గం



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 20 - ప్రభాతవార్త:

తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేసన్ (టీఎస్‌టీటీఎఫ్) రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఆదివారం సాయంత్రం ఖమ్మం పట్టణ కేంద్రం బంజారా భవన్‌లో జరిగిన సమావేశంలో ప్రకటించారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మాలోత్ శివ నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లకావత్ రాందాస్, బానోత్





శ్యాంలాల్ పరిశీలకులుగా వ్యవహరించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అద్యక్షుడిగా బానోత్ ఈరు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బానోత్ రాములు నాయక్‌ను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా గౌరవ సలహాదారులుగా బీఎల్‌వీ రత్నాకర్, రాష్ట్ర సహాధ్యక్షుడిగా లావుద్యా రాందాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రమేష్ రాథోడ్, గంగావత్ లింగా నాయక్, కిషన్ రాథోడ్, బానోత్ రంగనర్సర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌సింగ్, వసంత, వాంకుడోత్ రామకృష్ణ, బిక్షపతి, మత్రు, రాములు, బిక్కులాల్, కేలోత్ నరేష్, ధరావత్ హనుమలను కొత్త కమిటీలో ఎన్నుకున్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



కొత్తగూడెం టౌన్, జనవరి 20 - ప్రభాతవార్త:

ప్రభుత్వ డ్రైవర్ల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వనమా శ్రీనివాసరావు, జిల్లా కోకన్వీనర్ వేగా నాగరాజు, జిల్లా కోశాధికారి నందకిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు కే సమ్మయ్య, జెసి డ్రైవర్ శివ, క్యాంప్ ఆఫీస్ డ్రైవర్ ఉదయ్, డిఆర్డిఏ డ్రైవర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ప్రసాద్‌ను అభినందించిని కలెక్టర్

కొత్తగూడెం టౌన్, జనవరి 20 - ప్రభాతవార్త:

కలెక్టరేట్‌లోని ఎన్నికల విభాగంలో పనిచేస్తున్న తహసీల్దార్ దారా ప్రసాద్ ఆదివారం టాటా ముంబై మారతాన్ 42.195 కిలో మీటర్ల విభాగంలో పాల్గొని 5 గంటల 13 నిమిషాల 35 సెకండ్లలో దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌లు ప్రత్యేకంగా అభినందించారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఈ విధంగా శారీరకంగా, మానసికంగా ఫిట్నెస్‌గా ఉండటం ఎంప్లాయిస్ అందరికీ ఎంతో ఉపయోగకరమని, అందరూ కూడా దారా ప్రసాద్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రమాదేవి, రంగా ప్రసాద్, శ్రీనివాస్ యాదవ్, సాయికృష్ణ, రామకృష్ణ, నవీన్, నజీర్, సంపత్‌లు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

# క్విజ్ పోటీలు విజేతలకుబహుమతులు అందజేత



జూలూరుపాడు, జనవరి 20 - ప్రభాతవార్త:

ఎల్లంకి కళ్యాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఎస్సే రైటింగ్ క్విజ్ కాంపిటేషన్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ఎల్లంకి సత్యనారాయణ ఎల్లంకి రమేష్ చేతుల మీదుగా అందజేశారు. బాలికల విద్య కొరకు వారి ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని బాలికలకు శానిటరీ ఫ్యాట్స్, సైన్స్ పరికరములు పదవ తరగతి బాలికలకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనర్స య్యమాట్లాడుతూ... బాలికల విద్య కొరకు పాఠశాలకు పలు పరికరములు వితరణ చేయడం జరిగింద నీ అన్నారు. ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేస్తూ వారిని అభినందిం చారు కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఎల్లంకి రమేష్ నాగమణి శ్రీదేవి, శ్రీధర్, సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాస్, సురపనేని శాంతకుమారి, రామనాథన్ , జివిఆర్ ప్రసాద్, జి వెంకటేశ్వర్, ఉమామహేశ్వరి, సునీత, లలిత, గురుమూర్తి, పటేల్, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ ఎలక్ట్రిషన్ తప్పనిసరిగా ప్రమాద బీమా కట్టుకోవాలి

చంద్రుగొండ ప్రభాతవార్త

ప్రైవేట్ ఎలక్ట్రిషన్ లో పనిచేస్తున్న వారందరూ తమ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ప్రమాద భీమా (ఇన్సూరెన్స్) ను కట్టుకోని కుటుంబానికి భరోసా కల్పించాలని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సంఘం మండల అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ అన్నారు. సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్స్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇటీవల



సంఘం రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకోగా లేబర్ ఆఫీసర్ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేసి రిజిస్ట్రేషన్ నెంబర్ బి/307/2025 కేటాయించారు. సంఘం నూతనంగా రిజిస్ట్రేషన్ ఆయన సందర్భంగా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా షేక్ ఆసిఫ్, ఉపాధ్యక్షుడిగా దిబ్బెందుల బాబురావు, జనరల్ సెక్రెటరీగా మన్నెం వీరేంద్ర ప్రసాద్, జాయింట్ సెక్రెటరీగా షేక్ హైమత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ ఆబిద్, ట్రెజరర్ గా షేక్ నజీర్, జాయింట్ ట్రెజరర్ గా షేక్ హాబీబ్, కోర్ కమిటీ మెంబెర్ గా షేక్ షావలి, గౌరవ సలహాదారుడిగా పిట్టల రామ్, లక్ష్మణ్, కాకాటి లక్ష్మణ్, శ్రీను, భదావత్ రమేష్, చారి లను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎలక్ట్రిషన్ వర్క్ అంటే ప్రమాదంతో కూడుకున్న పని అని. ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటిస్తూ తమ వృత్తి ధర్మాన్ని కొనసాగించాలన్నారు అలాగే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రమాద బీమా రూ 10 లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.

# కొచ్చర్లను అభినందించిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం టౌన్, జనవరి 20 - ప్రభాతవార్త:

కొత్తగూడానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త కొచ్చర్ల సురేష్‌ను నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అభినందించారు. తెలుగు అసోసియేసన్ ఆఫ్ బుక్ ఆఫ్ రికార్డు తానా, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పొయెట్రి అకాడమీ వారు ఐఎస్‌వో గుర్తింపు పొందిన ఇజయవాడ శ్రీశ్రీ కళావేదికపై కొచ్చర్ల సురేష్ జాతీయ ప్రతిభా పురస్కారం అవార్డును 2025 అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, నాయకులు అభినందించారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలి తహసిల్దార్ కు వినతి



మధిర జనవరి 20 ప్రభాతవార్త

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం(తి।రీళీ) స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించి తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంద సైదులు మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాక రైతులు తీవ్ర అప్పులు ఊబిలో కూరుకు పోతున్నారని అన్నారు. మిర్చి 25 వేలు క్వింటాలుకు ప్రతి 10,000 క్వింటాలకు మద్దతు ధర కల్పించాలి ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ డబ్బులు వెంటనే అకౌంట్లో జమ చేయాలన్నారు. ఖరీఫ్ రబీ సీజన్ల రైతు భరోసా రూ.15000లు రైతుల ఎకౌంట్లో జమ చేయాలి రుణమాఫీ రాని రైతులందరికీ వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలి కొత్త రుణాలు మంజూరు చేయాలన్నారు. డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించవలసిందిగా సిఐటియు జిల్లా నాయకులు శీలం నరసింహారావు పడకంటి మురళి వడ్రానపు మధు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావు మహిళా సంఘం నాయకులు గౌర రాజు ధనలక్ష్మి రైతు సంఘం నాయకులు మద్దాల మహేందర్ మరియు ఇతర రైతులు. తాసిల్దార్ ను కోరారు.

# వృద్ధురాలు వీరమ్మ సమస్యను పరిష్కరించాలి



ఎర్రుపాలెం, జనవరి 20, ప్రభాతవార్త:

కన్నకొడుకులు తన పేరుతో ఉన్న ఇంటిని తనను మోసం చేసి నకిలీ వీలునామాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, గ్రామపంచాయతీ రికార్డుల్లో మనువడు, మనుమరాలు పేరుతో నమోదు చేసుకున్నారని బాధితురాలు మగినం వీరమ్మ జిల్లా పంచాయతీ అధికారి వద్ద తన గోడును వెళ్లబోసుకున్నారు. ఆమె పరిస్థితిని అర్థం చేసుకున్న డీపీవో బాధితురాలి పేరును గ్రామపంచాయతీ రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశాలు జారీచేసినా గ్రామపంచాయతీ కార్యదర్శి తనను కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని తప్ప తన ఆస్తిని తన పేరుతో నమోదు చేయటం లేదని బాధితురాలు వీరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.



బాధితురాలు మగినం వీరమ్మ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆమెకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మండలపరిషత్ కార్యాలయం ఎదుట బాధితురాలు వీరమ్మతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ 70సంవత్సరాలు వయస్సు కలిగిన వృద్ధురాలైన వీరమ్మ అనారోగ్యసమస్యలతో సతమతమవుతుందని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. వెంటనే ఆమె పేరును గ్రామపంచాయతీ రికార్డుల్లో నమోదు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు, బాధితురాలు వీరమ్మలను ఎంపీడీవో సుందర్ రెవెన్యూ కార్యాలయానికి పిలిపించారు. తహసీల్దార్ ఉషాశారదా సమక్షంలో చర్చలు జరిపి బాధితురాలు వీరమ్మకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, అమరయ్య, బాధితురాలి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట



మధిర రూరల్, జనవరి 20 ప్రభాతవార్త

మధిర రూరల్ సెక్షన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పొలం బాట కార్యక్రమాన్ని మండల పరిధిలోని చిలుకూరు, ఖమ్మంపాడు గ్రామాలలో రైతులకు విద్యుత్ వినియోగించు సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, అదేవిధంగా మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని, వ్యవసాయ ట్రాన్స్ ఫారముల కాల పరిమితి పెరిగేలా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సెక్షన్ ఏ ఈ ఎస్.మైథిలి, లైన్ ఇన్స్పెక్టర్ కృష్ణ లైన్మెన్ వెంకటేశ్వరావు, ఏఎల్ఎం నాగరాజు ,ప్రకాష్ రావు, నిడమానూరి నరసింహారావులతో పాటు రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం....



బోనకల్. ప్రభాతవార్త,,

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా 10 మండలాల స్థాయి క్రికెట్ కబడ్డీ బహుమతుల సోమవారం ప్రధానం చేసిన కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు ఇటీవల సంక్రాంతి సందర్భంగా బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామంలో పది మండలాల స్థాయి క్రికెట్ కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది అందులో గెలుపొందిన కబడ్డీ మొదటి ప్రైస్ బనిగండ్లపాడు ఎర్రిపాలెం మండలం 15000 రూపాయలు కబడ్డీ సెకండ్ ప్రైజ్ తనికెళ్ళ కొనిజర్ల మండలం 8000 రూపాయలు కబడ్డీ మూడో బహుమతి నారాయణపుర బోనకల్ 4000 రూపాయలు క్రికెట్ మొదటి ప్రైస్ 15000 రూపాయలు క్రికెట్ రెండో ప్రైజ్ 8000 రూపాయలు బహుమతులు అందజేయడం జరిగింది ఈ క్రీడలకు సహకరించిన దాతలు కర్నాటి గోపాలరావు గారి జ్ఞాపకార్థం 15 వేల రూపాయలు చిరుమామిళ్ల సాయిబాబా గారి జ్ఞాపకార్థం పదివేల రూపాయలు సంగ్ర కిరణ్ గారు పదివేల రూపాయలు బీపీ నాయక్ గారు 5000 రూపాయలు భాగం రాకేష్ గారు 5000 రూపాయలు మేడి ఆదామ్ గారి జ్ఞాపకార్థం 5000 రూపాయలు ఆర్టీసీ కండక్టర్ నాగులు ఆళ్లపాడు 5000 రూపాయలు సంగ్ర శీను చిన్న బీరవెల్లి 5000 రూపాయలు ఈ క్రీడలకు దాతలు సహకరించారు ఈ కార్యక్రమంలో ఆళ్లపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు బుంగరాములు కందుల పాపారావు పారా వెంకట మోహన్ రావు తోటకూర వెంకటేశ్వరరావు వేల్పుల రమేష్ మల్లాది లింగయ్య మరీదు బరకయ్య మందడపు రవి క్రీడాకారులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఎర్రుపాలెం, జనవరి 20, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, రేషన్‌కార్డులకు సంబంధించి ఈనెల 21వతేదీ నుంచి 23వతేదీ వరకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో నిర్వహించే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఉషాశారదా సూచించారు. ఆయా గ్రామాల్లో జరిగే గ్రామసభల్లో ప్రజలు పాల్గొని తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. గ్రామసభలకు ఆయాశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని పేర్కొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# రేషన్ కార్డు సర్వే ప్రక్రియను పరిశీలించిన డిపిఓ



బోనకల్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం గ్రామపంచాయతీలను సోమవారం మధిర నియోజక వర్గ స్థాయి ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. ఏ. ఎస్.పి. ఆశాలత సందర్శించారు. రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చేశారు. సర్వే పారదర్శకంగా చేయాలని, ఎటువంటి లోపాలు రాకూడదని, అనర్హులను అర్హులుగా గుర్తించరాదని, ప్రభుత్వం చేపడుతున్న నాలుగు పథకాల సర్వే పేదలకు న్యాయం జరిగేలా చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం వరకు సర్వే పూర్తిచేయాలని సర్వే చేస్తున్న అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమములో మండల ప్రత్యేక అధికారి కడారు విజయ భాస్కర రెడ్డి , ఎంపీడీవో రు రావత్ రమాదేవి, ఎంపీఓ వ్యాకరణ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్నెట్ సేవల కొరకు ll వేల రూపాయలు వితరణ



బోనకల్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయమునకు గ్రామపంచాయతీ విభాగము నందు నిధుల సమస్యతో ఇంటర్నెట్ సౌకర్యము లేక ఇబ్బంది పడుతున్నందున భాగం ఫౌండేషన్ అధ్యక్షులు శ భాగం రాకేష్ వారి ఫౌండేషన్ నుంచి 11,000 వేల రూపాయలు ఒక సంవత్సరం పాటు ఇంటర్నెట్ సేవలు కొరకు నిధులు సమకూర్చి వితరణగా సోమవారం ఎంపీడీవో రురావత్ రమాదేవి,ఎంపీవో వి.వి .ఎస్ శాస్త్రి లకు అందజేశారు. వారికి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి సిబ్బంది ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంఈఓ దామాల పుల్లయ్య, గిర్ధావర్ 1 గుగులోతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

కామేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:

తక్కుగూడ ఘటనకు నిరసనగా సోమవారం కామేపల్లి మండలంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలోనిరసన ప్రదర్శన నిర్వహించారు.ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నిరసనలో ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎం.నర్సింహారావు, జి.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, నల్లమోతు శ్రీనివాసరావు, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి ఆలోచించుకోండి

- కనుమూస్తే మరణం..
కను తెరిస్తే జననం...
- ఇన్సూరెన్స్ అనేది మీ తర్వాత కుటుంబానికి ఆసరా
- ప్రతీ ఒక్కరూ జీవిత బీమా కలిగి ఉండాలి
- డ్రైవర్లు, మీడియా మిత్రులు కూడా ఇన్సూరెన్స్ కట్టుకోవాలి
- ఈ అందరి తరపున రూ.20 ప్రీమియం కట్టడానికి నేను రెడీ
- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్



*కొత్తగూడెం క్రైం, జనవరి 20 - ప్రభాతవార్త:*
"ఓ డ్రైవరన్నా... ఒక్కసారి ఆలోచించుకో... కను మూస్తే మరణం... కను తెరిస్తే జననం.. ఒక రెప్పపాటు లాంటిది ఈ జీవితం... కానీ నీ తర్వాత నీ కుటుంబం రోడ్డున పడకుండా ఉండాలంటే... వారు ఆర్థికంగా ఇబ్బందులు పడొద్దని భావిస్తే ఖచ్చితంగా బీమా కట్టుకో... ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కుటుంబ పెద్దను కోల్పోయిన చాలా కుటుంబాలు రోడ్డున పడ్డ సంఘటనలు మనం చూస్తూనే ఉన్నాం.. ఇకనైనా తెలుసుకోండి... మీరు మారండి... నలుగురికి చెప్పండి..." అంటూ అందరినీ ఆలోచింపజేసే విధంగా... అందరి హృదయాలను కదిలించే విధంగా కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ వ్యాఖ్యానించారు. కొద్దిసేపు ఆయన మాటలను విన్నవారంతా ఆలోచనలో పడ్డారు. అసలు జీవిత బీమా ప్రాముఖ్యతను తెలుసుకొని అందరూ సంసిద్ధులయ్యారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు ఆ ప్రాంతమంతా నిశ్శబ్దంగా మారింది. ఆసక్తిగా ఆయన ప్రసంగాన్ని అందరూ వినసాగారు. ఎప్పుడూ కేసులు, గొడవలు, శాంతిభద్రతల పటిష్టత కోసం బిజీబిజీగా ఉండే అధికారి ఒక్కసారిగా అందరిని ఆలోచింపజేసేలా ప్రసంగించడం... ఆయన చెప్పే ప్రతీ మాటను విన్న వారంతా కరతాలధ్వనులతో అభినందనలు తెలియజేశారు.

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్వాల సందర్భంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఆటో యజమానులకు, డ్రైవర్లకు జీరో బ్యాలెన్స్ ఎకౌంటు..ప్రమాద భీమా ఇన్సూరెన్స్ పై అవగాహన సదస్సును జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్సై నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సీఐ లు ట్రాఫిక్ పోలీసులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కడలేని విధంగా కొత్తగూడెంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్వాల సందర్భంగా ఆటో యజమానులకు డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలతో పాటు, ఇన్సూరెన్స్ పాలసీ గురించి, కుటుంబ సభ్యులకు భరోసా గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఎస్ బీ ఐ ద్వారా జీరో బ్యాలెన్స్ అకౌంట్ లు ఓపెన్ చేసుకునేందుకు అవకాశం కల్పించిందని, కేవలం 20 రూపాయలు జీరో బ్యాలెన్స్ అకౌంట్ తో రెండు లక్షలు భీమా ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం పీఎం సురక్ష భీమా యోజన, జీవన జ్యోతి ద్వారా ప్రమాద భీమా రెండు లక్షల రిస్క్ కవరేజ్ సంవత్సరం పాటు ఉండేలా 436 రూపాయలు ప్రీమియం చెల్లించాలని, తక్కువ మొత్తంలో ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా సంవత్సరం మొత్తం రిస్క్ కవరేజ్ ఉంటుందని, దీంతో కుటుంబానికి భరోసా ఉంటుందని తెలిపారు.

ప్రతి ఒక్కరికి ఇది ఎంతో అవసరం, ఉపయోగ పడుతుందని, వర్షం వచ్చినప్పుడు ఇల్లు కట్టుకోవడం కంటే రక్షణ కోసం ముందే ఇల్లు కట్టుకుంటారు, అదేవిధంగా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు మోటివేషన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించడం జరుగుతుంది. ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకం గురించి, జీవన జ్యోతి యోజన పథకం గురించి విశదీకరించారు. డ్రైవర్లు, నిరుద్యోగులు ఏదైనా ప్రమాదం జరిగితే రూ.20 ప్రీమియం ఏడాదికి కడితే వారికి రూ. 2 లక్షలు బీమా ఇన్సూరెన్స్ అందజేయడం జరుగుతుందని, రూ.436 కడితే ఎలాంటి మరణం అయినా కానీ రూ.2 లక్షలు ఇన్సూరెన్స్ పాలసీ వర్తిస్తుందని చెప్పారు. సుమారు 300 మంది రూ.20 కట్టి జీరో అకౌంట్ ఓపెన్ చేసి ఈ సదుపాయాన్ని పొందుతున్నారు.

ఈ ఇన్సూరెన్స్ కట్టడం ద్వారా తమ తర్వాత వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని అన్నారు. ఆలోచించుకుంటే దారిద్ర్య రేఖకు దిగవున ఉన్న కుటుంబాలు కూడా ఉన్నాయి... తమ కుటుంబాల్లో చావు కార్యక్రమాలు చేయడానికి కూడా డబ్బులు లేని వారు ఉన్నారు. ఆ కుటుంబాలు పడే బాధ వర్ణణాతీతం అన్నారు. అన్ని విషయాలను ఆలోచించి ప్రధానమంత్రి ఒక గొప్ప సంకల్పంతో దీన్ని ప్రవేశపెట్టారు. డ్రైవర్లు, మీడియా మిత్రులు కూడా ఈ ఇన్సూరెన్స్ పాలసీలో జాయిన్ కావాలని కోరుకుంటున్నామన్నారు. జీరో బ్యాలెన్స్ అకౌంట్, పీఎం సురక్షా బిమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమ యోజన పథకం ఏదో ఒకటి కట్టాలని, ఏడాదికి రూ.436 బీమా ప్రీమియం కడితే ఎలాంటి మరణానికి అయినా సరే రూ.2 లక్షలు బీమా వర్తిస్తుంది. ప్రమాదాల్లో క్షతగాత్రులుగా మారిన వారు, ఏదో ఒక అవయవం కోల్పోయి కుటుంబాల్లో ఇబ్బందులు పడే వారికి కూడా రూ.2 లక్షల బీమా వర్తిస్తుందని అన్నారు. జీరో బ్యాలెన్స్ అకౌంట్ ఓపెన్ చేస్తే వెంటనే బీమా కవర్ అవుతుందని అన్నారు. రెగ్యులర్‌గా ప్రీమియం రన్ కావడానికి ఎలాంటి ప్రీమియం చార్జెస్ కూడా ఉండవన్నారు. బాండ్ పేపర్లు కూడా బ్యాంకు వారే ఇస్తారని, వాటిని కూడా దగ్గర పెట్టుకోవాలన్నారు. ధనికులకు రూ.2 లక్షలకంటే ఎక్కువ కాకపోవచ్చు కాని మనలాంటి సామాన్య కుటుంబాలకు మాత్రం ఈ రూ.2 లక్షలు కూడా ఎక్కువే అవుతుందన్నారు. అవసరంలో ఉన్న వారికి ఇది ఎంతో తోడ్పాటుగా ఉంటుందన్నారు. కను తెరిస్తే జననం.. కను మూస్తే మరణం... ఒక రెప్పపాటు లాంటిది ఈ జీవితం. మన తర్వాత మన కుటుంబ సభ్యులు రోడ్డున పడకుండా ఉండాలంటే ఈ బీమా ఎంతో ఉపయోగపడుతుంది. ఒక టీ తాగితే అయ్యే ఖర్చు రూ.20 ఆ టీ వాల్యూ ని బీమా ప్రీమియంగా చెల్లించుకుంటే మీకు రూ.2 లక్షలు వస్తాయన్నారు. ఒకవేళ రూ.20 ప్రీమియం మీరు కట్టకపోతే అది కూడా తానే భరిస్తానని, 500 మంది అంతకన్నా ఎక్కువ మంది ఉన్నా కానీ వారి ప్రీమియం కూడా తానే కడతానని డీఎస్పీ చెప్పడంతో అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీతో పాటు త్రీటౌన్ సీఐ శివప్రసాద్, ఎస్సైలు ట్రాఫిక్ ఎస్సై నరేష్, రవికుమార్, బ్యాంకు అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### - భద్రాచలం ఐటీడీఏ పీవోకు ఇఫ్టూ నాయకుల వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20 :*



పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాల్లోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రత్యేకంగా బుగ్గ, ఖమ్మంతోగు, బుడుగుల, రాయన్నపేట గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరుతూ సోమవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్డీ నాసర్‌పాష, నాగుల జ్యోతి, బాడిశ శ్రీను, శ్యామల, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రాజెక్టు కొరకు స్వచ్ఛంద సంస్థల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం, ప్రభాతవార్త :*

2024 - 25 సంవత్సరానికి సంబంధించి షెడ్యూలు తెగల కులాల సంక్షేమం కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల నుండి కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన దరఖాస్తు స్వీకరణ ప్రారంభించబడి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఎన్‌జీవో.ట్రైబల్,జీవోవి.ఇన్ పోర్టల్ ద్వారా స్వీకరిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆసక్తి కలిగిన స్వచ్ఛంద సంస్థల నుండి కొత్త ప్రాజెక్టు ప్రతిపాదనలకు సంబంధించిన దరఖాస్తులు 01.01.2025 నుండి 15. 02.2025 వరకు ఆన్లైన్లో దరఖాస్తుల సమర్పించగలరని ఆయన సూచించారు.

## యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

*భద్రాచలం, ప్రభాతవార్త :*



యశోద ఫౌండేషన్ సేవా సమితి కార్యాలయం నందు మొదటి వార్షికోత్సవం సందర్భంగా దివ్యాంగులకు వృద్ధులకు పేదలకు బియ్యం పంపిణీ, అన్నదానం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు అధ్యతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, డాక్టర్ భాను ప్రసాద్ మాట్లాడుతూ.... సేవా సమితి చేస్తున్నటువంటి ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమాకాంత్ వెంకట్ రెడ్డి, జిందా, రాజీవ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు,ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి,పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి, అన్నదాత అప్పనదాసు బాబు, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, మర్మం చిట్టిబాబు, మారం ఈశ్వర్ రెడ్డి, జాన్ కుమార్, కోట ప్రభాకర్, కుమార్, రమాదేవి, రాణి, అప్పారావు, మేడ్చల్ లక్ష్మణ్ కొమ్మ గిరి నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు వెంటనే డబుల్‌బెడ్ రూంలు కేటాయించాలి

*సారపాక, ప్రభాతవార్త :*

గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ బెడ్ రూమ్ లు శిథిలం అయిపోతున్నాయి బూర్గంపాడు మండలం చెరువు సింగారం గ్రామంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు నిర్మించడం జరిగింది కానీ ఇంత వరకు అక్కడ ఉన్న ఆదివాసి గిరిజనులకు డబల్ బెడ్ రూములు ఇవ్వలేదని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం డబుల్‌రూంలను సీపీయం బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పూర్తి అయిందని గుర్తు చేశారు. కనీసం నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ పూర్తి చేయకపోగా నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ లోకి ఇళ్లల్లోకి ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇవ్వకపోవడం చాలా దారుణమన్నారు. వెంటనే స్పందించి చెరువు సింగారం గ్రామ ప్రజలకు డబల్ బెడ్ రూమ్ లు ఇల్లు కేటాయించాలని అక్కడ త్రాగునీరు బోర్లు వేయాలని కరెంటు సహకారం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్ప సత్యనారాయణ, సర్ప చిన్న రాజు, తాటి తిరపతయ్య, ఉదయం శ్రీను, సర్ప పెద్దరాజు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్



***ఖమ్మం, జనవరి 20, ప్రభాత వార్త:***

ప్రజావాణి దరఖాస్తుల కు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ముదిగొండ మండలంలో క్రొత్తగా నియమించబడిన రేషన్ డీలర్లకు కార్డుల విభజన చేయగా, తమకు సంబంధించిన కార్డులకు సంబంధించి రేషన్ బియ్యం దూరం వెళ్ళితీసుకోవడం జరుగుతున్నట్లు, దీంతో ఇబ్బందిగా ఉందని, రేషన్ కార్డుల సమవిభజనకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, మత్కేపల్లి నామారం కు చెందిన చిలక సైదులు, తనకు గల సర్వే నెం. 371, 383, 386/ఇ, 387/ఇ2, 388/ఇ2, 293/ఏ, 297 లోని భూమికి విలువ ధ్రువీకరణ పత్రం ఇవ్వగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు తగుచర్యకు ఆదేశించారు. వేంసూరు మండలం వేంసూరు గ్రామం నుండి బింగి సత్యనారాయణ, తనకు సర్వే నెం. 103/1/10 లో గల భూమిని రెవెన్యూ అధికారులు పొరపాటున మరొకరి పేరున నమోదుచేసి, పాస్ పుస్తకం జారీచేసారని, విచారించి న్యాయం చేయాలని కోరగా, కల్లూరు ఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక ప్రకాష్ నగర్ నుండి ఓదెల వనిత, తాను దివ్యాంగురాలినని, తనకు రేషన్ కార్డ్, పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లె నుండి పొట్రూ భారతమ్మ, తన కుమారులు తన 3 ఎకరాల భూమి తీసుకొని, తనను చూడకుండా గెంటి వేశారని, తన పొలం, తనకు ఇప్పించమని కోరగా, కల్లూరు ఆర్డీవో కు విచారించి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి ఎస్కె. రహీమ్, తాను పేదవాడినని, తనకు భార్య, ఇద్దరు పిల్లలు, కిరాయి ఇంటిలో అద్దె కట్టలేని పరిస్థితి ఉందని, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం కానీ ఇప్పించాలని కోరగా, నగరపాలక సంస్థ కమీషనర్ కు పరిశీలనకై ఫార్వార్డ్ చేశారు. కొనిజర్ల మండలం గోపవరం గ్రామం నుండి మార్కాపుడి సుమలత, తాను బి.టెక్. చదువుకొని, నిరుద్యోగిగా ఇంటి వద్ద ఉన్నట్లు, అవుట్ సోర్సింగ్ లో ఉపాధికై కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## 21,37 డివిజన్లలో శానిటేషన్ పనులు పరిశీలించిన కమిషనర్

***ఖమ్మం కార్పొరేషన్ జనవరి 20 ప్రభాత వార్త***



రేపటి నుంచి వార్డు సభలు జరగనున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం అసిస్టెంట్ కమిషనర్ గారితో కలిసి 21 , 37 డివిజన్లో పర్యటించడం జరిగినది 37 డివిజన్లో పర్యటిస్తూ రోడ్లు డ్రైనేజీలు సరిగా శుభ్రం చేస్తున్నారా లేదా అనేది పరిశీలించడం జరిగినది. కొన్ని కొన్ని రోడ్లలో కాలువలు శుభ్రంగా లేనందున మరల ఇలా కనపడితే జవాన్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకుంటానని అన్నారు, 21వ డివిజన్లో పర్యటిస్తుండగా అక్కడ రోడ్లు మరియు కాలువలు శుభ్రంగా లేనందున రోడ్డుపైన చెత్తకుప్పలు కనబడుతుండు ఉండటం వల్ల సంబంధిత జవాన్ బి . శ్రీనివాస్ నీ సస్పెండ్ చేయాలని అసిస్టెంట్ కమిషనర్ గారిని సానిటరీ సూపర్వైజర్ నీ ఆదేశించడం జరిగినది ఇక మీద సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు సానిటరీ జగన్ ఎవరైనా వారికి సంబంధించిన డివిజన్లో ఎక్కడైనా చెత్త కనిపించిన కాలువలు శుభ్రం చేయకపోయినా చెత్త సేకరణ చేయకపోయినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని ప్రతి ఒక్క జవాన్ వారి వారి డివిజన్లో ఎక్కడైనా కాలువ తీయకుండా కనపడిన చెత్త కుప్పలు కనబడిన రోడ్డు శుభ్రం చేయకుండా కనపడిన అట్టి బాధ్యత వారే వహించాల్సి వస్తుందని అందువల్ల ప్రతి ఒక్క డివిజన్ జవాన్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రతిరోజు వారి డివిజన్లో ఎక్కడ చెత్త కనపడకుండా శుభ్రంగా ఉండేలా పనిచేయాలని ఆదేశించడం జరిగినది.

## కామ్రేడ్ లెనిన్ శతవర్ధంతి సభను జయప్రదం చేయండి

***రఘునాథపాలెం జనవరి 20 ప్రభాత వార్త***

మండల పరిధిలోని రాంఖ్య తండా గ్రామంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయాలనిరంక్యా తండ గ్రామంలో గ్రూప్ మీటింగ్ జరపడం జరిగింది అందులో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి కేలోతూ.లక్ష్మణ్ మాట్లాడుతూ... జనవరి 21 2024 నాటికి మారిస్ట్ మహోపాధ్య యు లలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడైన 100 సంవత్సరాల నిండుతుందని ఈ సందర్భంగా సంవత్సరం కాలం పాటు ఆయన యొక్క రచనలను అధ్యయనం చేయాలని సభలు సమావేశాలు నిర్వహించాలని ఆయన అన్నారు లెనిన్ రాసినటువంటి రచనలలో కొన్నింటిని ఎంచుకొని పార్టీ నాయకులను చేత ఇతర మాసిస్టు మేధావుల చేత ప్రసంగాలు చేయించాలని ఆయన అన్నారు కామ్రేడ్ లెలీన్ ఒక ఉన్నంత మధ్యతరగతి విద్యాది క కుటుంబంలో జన్మించాడు ఆయన తండ్రి స్కూల్ ఇన్స్పెక్టర్ గా పని చేసినాడు తల్లి విద్యావంతులరాలు ఆయన ఒక అన్నయ్య అక్కయ్య ఉన్నారు వారి కుటుంబం గొప్ప సంస్కరమైన కుటుంబం ఆయన అన్నయ్య కూడా విప్లవకారుడు. కామ్రేడ్ లెనిన్ కజాన్ యూనివర్సిటీలో న్యాయవిద్య అభ్యసిస్తుండగా జార్ పోలీసులు కామ్రేడ్ లెనిన్ ను తీవ్రవాద సంఘాలతో సంబంధాలు ఉన్నాయని పేరుతో యూనివర్సిటీ నుండి బహిష్కరించారు దానితో కామ్రేడ్ లెలిన్ ప్రైవేటుగా పరీక్షలు రాసి ప్రథమ శ్రేణిలో పాస్ అయ్యాడు. కావున సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆయనను గుర్తుతెస్తూ రేపు హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు శత వర్ధింతిని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ రఘునాథపాలెం మండల నాయకులు కెలాత్ .పాపారావు కెలోతూ ఎంకన్న. ధరావత్. శివలాల్ దావత్ శంకర్ భూ క్యా రవి కె శివ. కే. దేవ్ జి కిషన్ ధరావత్ బాబు. ధరావత్ వెంకట్రాం. జాటోత్. సోమల. కే. రమేష్ తదితరులు పాల్గొన్నారు

## లారీల వ్యాపారి 91 లక్షల కి దివాళా పిటిషన్

**ఖమ్మం లీగల్, :** కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన పంచకర్ల వీరాంజనేయులు మరియు అతని భార్య పంచకర్ల దుర్గాప్రసన్న లు ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 91 లక్ష 35వేలకు దివాలా పిటిషన్ దాఖలు చేశారు కేసు వివరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా వలపర్తిపాడు గ్రామానికి చెందిన దివాళ దారుడు మొదట లారీ డ్రైవర్ గా పని చేస్తూ తరువాత లారీలు కార్లను కొని అమ్మేవాడు దానితోపాటు లారీ ట్రాన్స్పోర్ట్ బిజినెస్ కూడా నిర్వహిస్తూ వ్యాపార అభివృద్ధి కొరకు మొత్తం 51 మంది వద్ద రుణాలు తీసుకున్నాడు వారి వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకోవడంతో పాటు వ్యాపార అభివృద్ధి కుంటు పడడంతో రుణ దాతలు అధికమవడంతో తన స్వగ్రామం నుండి ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం ప్రాంతంలో ఉంటున్నాడు. రుణ దాతల వత్తిడిఅధికామావాడంతో తమన్యాయవాదులు మువ్వా నాగేశ్వరావు దేవకి శ్రీనివాసరావు గుప్త మరియు నోముల వాసవి దేవి ద్వారా దివాలా పిటిషన్ దాఖలు చేశారు

## వినియోగదారులకు ఉత్తమమైన సేవలందించడమే లక్ష్యం

***ఖమ్మం జనవరి20, ప్రభాత వార్త :***




ఖమ్మం ప్రభుత్వ మాయాబజార్ జూనియర్ కళాశాల లో షేర్ ఆర్గనైఓజేషన్ ఆధ్వర్యం లో భారత టెలికాం ప్రాధికార సంస్థ ట్రాయ్ కాగ్ సభ్యుడు రావూరి ప్రభాకర రావు ఆధ్వర్యం లో సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రభాకర రావు మాట్లాడుతూ 1997 సంవత్సరం లో టెలికాం వినియోగదారుల హక్కుల కోసం టెలికాం రెగ్యూ లేటర్ అథారిటీ అఫ్ ఇండియా యాక్ట్ తీసుకొచ్చారని, టెలికాం రంగం లో ప్రపంచం లోనే భారత దేశం రెండవ స్థానం లో ఉందని, వినియోగదారులు ఉత్తమమైన సేవలు అందుకునేందుకు ఈ సదస్సు నిర్వ హిస్తున్న ట్లు తెలిపారు. మొబైల్ 2006 నుంచి పోర్టబిలిటీ అవకాశాన్ని కల్పిం చినట్లు, 2025 నాటికి దేశ వ్యాప్తంగా ఏడు లక్షల గ్రామాలలో ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైయ్ సి ఏ జి కే.స రామ రావు ప్రిన్సిపాల్ ,డ.సుధీర్ బి ఎస్ ఎన్ ఎల్, ఏ జి ఎం ,వీ రమేష్ బాబు ఎయిర్టెల్ డిస్ట్రిబ్యూటర్ ,ఎం భానుకుమార్ వోడాఫోన్ ఐడియా ,.కిషోర్ బాబు సువద సాఫ్ట్వేర్ ,జి.శ్రీకాంత్ వెంకటేశ్వరారావు ,ఎం.రమేష్ ,బి.సైదులు ,ఎం.మహేష్ , శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు



## ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు నామినేషన్

***ఖమ్మం కార్పొరేషన్ జనవరి 20 ప్రభాత వార్త***



ఖమ్మం జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఎన్నికలు భాగంగా శేషగిరిరావు ప్యానెల్ గా సోమవారం ఖమ్మం బొమ్మన సెంటర్ నందు నామినేషన్ వేయడం జరిగింది. అధ్యక్షులుగా బండారు శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శిగా మర్రెల నాగేశ్వరరావు, కోశాధికారిగా భూక్యా బాలాజీ నామినేషన్ పత్రాలను ఎన్నికల కమిటీకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శేషగిరిరావు ప్యానల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అభివృద్ధి పథంలోకి నడుపుటకు సంఘం క్నోస ఫోటోగ్రాఫర్ విజన్ సంక్షేమం అభివృద్ధియే లక్ష్యంగా మా యొక్క ప్యానెల్ని గెలిపించాలని సంఘ అభివృద్ధికి పాటు పడుతూ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ సభ్యులందరికీ అందుబాటులో ఉంటామని ఈనెల తేదీ ఎన్నికలు 28012025 సాయంత్రం5 గ.ల తర్వాత ఎన్నికల ఫలితాలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల పిఎస్టీలు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు స్టూడియో మిక్సింగ్ యూనిట్ యజమానులు పాల్గొన్నారు




# నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

**- అర్హులకు అన్నివర్గాలకు న్యాయం జరగాలనేదే ప్రభుత్వ లక్ష్యం**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20 :*

రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందజేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హులైన ప్రతిఒక్కరికి న్యాయం జరగాలనేదే ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తున్నానని, పార్టీలకు అతీతంగా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి



సంక్షేమ పథకాలు అమలుచేస్తామన్నారు. ఈ నెల 26న రాష్ట్రప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతుభరోసా, కొత్తరేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలుచేయనుందన్నారు. ఈ నెల 21 నుంచి 24వరకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని, 26న ఎంపికైన లబ్ధిదారులకు హక్కుపత్రాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. పినపాక నియోజకవర్గంలో భారీగా కురిసిన వర్షాలవలన వరదలు వచ్చి ఇండ్లు కోల్పోయినవారికి, అగ్నిప్రమాదంలో ఇండ్లు కాలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విధంగా కృషిచేస్తున్నట్లు, ప్రతిఒక్కరు గ్రామసభల్లో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, పినపాక నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, నీలకంఠేశ్వరస్వామి ఆలయకమిటీ చైర్మన్ కూచిపూడి బాబు, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, ఎస్.గణేష్‌రెడ్డి, టి.సుబ్బారెడ్డి, పోలమూరి రాజు, రహీంపాషా, పాతూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈనె 26న రిపబ్లిక్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**- మండలంలోని ప్రైవేటు పాఠశాలలు వేడుకల్లో భాగస్వాములు కావాలి**

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20 :*



ఈ నెల 26న రిపబ్లిక్ డే వేడుకలను సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని భద్రాద్రి స్టేడియంలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక జీఎం కార్యాలయం కాన్ఫిరెన్సు హాలులో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలు భాగస్వామ్యం కావాలని అన్నారు. అన్ని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, పర్సనల్ ఆఫీసర్‌లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ఆఫీసర్ శైలేంద్రకుమార్‌కు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సర్వే అధికారి శైలేంద్రకుమార్ బదిలీపై భూపాలపల్లి ఏరియాకు వెళుతున్న సందర్భంగా సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా అధికారుల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. తొలుత ఆయనకు మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతులమీదుగా జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఏఎస్‌వో వెంకటరామారావు, డీజీఎం(పర్సనల్) రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(ఫైనాన్స్) ఎం.అనురాధ, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, డీజీఎం(ఓసీ స్టోర్స్) రామకృష్ణ, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఏరియా సర్వే అధికారి దయాకర్, డీవైఎస్ఈ శోభన్‌బాబు, సర్వర్ నబీ, బాబుల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా బూర్గంపాడు, పినపాక మండలాలకు చెందిన లబ్ధిదారులకు రూ.1,25,000ల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎంను కలిసిన బీజేపీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో మండల బీజేపీ నాయకులు కలిశారు. మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి మెట్లు ఏర్పాటుచేస్తున్న సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తొలుత శాలువాతో ఏరియా జీఎంను ఘనంగా సన్మానించారు. బీజేపీ పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతి, మణుగూరు పట్టణ మాజీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, మాజీ కార్యదర్శి బీరం రమేష్, నాయకులు కిషోర్‌బాబు, కట్టా నారాయణమూర్తి, అంకం పావనీ పాల్గొన్నారు.

## మణుగూరు ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

*పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, జనవరి 20 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పిండిగ వెంకట్, ప్రధాన కార్యదర్శి మార్తి శ్రీనివాసరావు, కోశాధికారి ఎస్డీ షాబీర్‌పాషాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, పినపాక నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, నీలకంఠేశ్వరస్వామి ఆలయకమిటీ చైర్మన్ కూచిపూడి బాబు, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, ఎస్.గణేష్‌రెడ్డి, టి.సుబ్బారెడ్డి, పోలమూరి రాజు, బల్లెం సురేష్, బర్ల శ్యేతన్, రహీంపాషా, కటుకూరి శ్రీను, పాతూరి వెంకన్న, తూపూడి శ్రీనివాస్, గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరు ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**- నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పిండిగ వెంకట్, మార్తి శ్రీనివాసరావు**

*పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, జనవరి 20 :*

మణుగూరు ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. పట్టణంలోని మౌనిక ఫంక్షన్‌హాలు నందు మండల జర్నలిస్టులు సమావేశం ఏర్పాటు చేసి ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా పిండిగ వెంకట్, ప్రధాన కార్యదర్శిగా మార్తి శ్రీనివాసరావు, కోశాధికారిగా ఎస్డీ షాబీర్‌పాషా, చీఫ్ అడ్వైజర్లుగా పూజారి చంద్రశేఖర్, మాచర్ల శ్రీనివాస్, వంగూరి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా ఈరెల్లి కిషోర్‌కుమార్, దామల్ల వెంకన్న,



ఉపాధ్యక్షులుగా దాసరి వెంకట్, నాదెండ్ల సతీష్, సహాయ కార్యదర్శులుగా బోగా ఓదేలు, కాంపాటి ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా స్టాలిన్, మిట్టపల్లి శ్యామ్, కె.రమేష్, స్పోర్ట్స్ సెక్రెటరీలుగా నక్కా సురేష్, పొడుతూరి ప్రసాద్, కలవల వెంకట్, కల్చరల్‌సెక్రెటరీలుగా ఉల్లి రామారావు, పులిపాటి పాపారావు, క్రమశిక్షణకమిటీ అధ్యక్షులుగా బిల్లా సీతారామయ్య, మల్లిడి భాస్కర్‌రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. నూతన ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకావడం సంతోషకరమని అధ్యక్ష, కార్యదర్శులుగా తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం కొరకు కలిసికట్టుగా పనిచేస్తామని, అందరూ నూతన కార్యవర్గానికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.



# పింక్ బుక్ రాసుకుంటున్నం...అన్ని తిరిగి చెల్లిస్తాం...

- కాంగ్రెస్ నాయకులను హామీలపై నిలదీయాలి- సీఎం రేవంత్‌వి తుపాకి రాముని మాటలు
- ఓట్లు అడిగేందుకు కాంగ్రెస్ నేతలు భయపడుతున్నారు- కాంగ్రెస్‌పై ప్రజలకు నమ్మకం పోయింది
-బీఆర్ఎస్ కార్యకర్తలను బెదిరిస్తే ఊరుకోం...-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతరావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

టేకులపల్లి,జనవరి 20, (ప్రభాతవార్త): కాంగ్రెస్ చేస్తున్న పనులన్ని చూస్తున్నమని మేము పింక్ బుక్ రాసుకుంటున్నామని, అన్ని తిరిగి చెల్లిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతరావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. టేకులపల్లి మండలంలోని వెంకట్యాతండా సమీపంలో సోమవారం బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాన్ని టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, బేతంపూడి సొసైటి డైరెక్టర్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఒక సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్



మాటలన్ని తుపాకి రాముడి మాటల్ల ఉన్నాయని అన్నారు. రానున్న ఏ ఎన్నికలైన గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే అని అన్నారు. కార్యకర్తలను బెదిరిస్తే ఊరుకోమని, సోషల్ మీడియాలో పోస్ట్‌లో పెడితే ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలిస్ స్టేషన్‌లో ఉంచుతున్నారని ఇలాంటివి చేస్తే ఇకమీదట ఊరుకోమని అన్నారు.

ప్రశ్నించారు. ఇల్లందు నియోజకవర్గంలో రానున్న 138 పంచాయతీల్లో, టేకులపల్లి 36 పంచాయతీల్లో గులాబీ జెండా ఎగురుతుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వస్తే ఎక్కడిక్కడ నిలదీయాలని అన్నారు.సమావేశానికి ప్రజలు వస్తుంటే కాంగ్రెస్ నాయకులు రానివ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. రేపు అర్హులకు పథకాల్లో ఎవరికైనా రాకుంటే ప్రజలు తిరగబడాలని అన్నారు.ఇప్పటికే రేషన్‌కార్డ్ పేరిటా మళ్లీ గ్రామసభలు అని మోసపూరిత హామీలను ఇస్తున్నారని పేర్కొన్నారు.సమావేశంలో పెద్దఎత్తున్న హాజరైన కార్యకర్తలు,ప్రజలకు బీఆర్ఎస్‌పై ఎంత నమ్మకం ఉందో తెస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, టేకులపల్లి మండల బేతంపూడి సొసైటి అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు బొమ్మెర వరప్రసాద్, బోడ బాలు, బీఆర్ఎస్ నాయకులు ధీమల సత్యనారాయణ, బానోత్ రామా, లాలునాయక్, బాలకృష్ణ, అప్పారావు, తేజవత్ రవి, జెబ్బ విజయలక్ష్మి, రేణుక, బాలాజీ, మూడ్ బాలు, ఇల్లందు నియోజకర్గ నాయకులు అచ్చయ్య, గణేష్, మండలనాయకులు పాల్గొన్నారు.





నాయకులు ఓట్లకోసం వస్తే ప్రజలందరూ నిలదీయాలని అన్నారు. సులానగర్‌లో చేరికలు ఒక బూటకమని, నాలుగురిని చేర్చుకోని కుటుంబాలు జాయినైన్లు ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఇల్లందు నియోజకవర్గంతో ఇప్పటి వరకు చేస్తున్న అభివృద్ధి పనులన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పెట్టినవేనని, ఇల్లందు సమస్యలపై అసెంబ్లీ మాట్లాడలేదని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. తక్కువ కాలంలోనే ఇంత వ్యతిరేకత వచ్చిన ఎకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని దుయ్యాబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి మోసపూరిత హామీలు ఇచ్చి ప్రభుత్వంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై ఎన్ని కేసులు పెట్టాలని అన్నారు. తులం బంగారం, రైతుబంధు, రుణమాఫీ ఇలా అనేక హామీలను ఇచ్చి ఇప్పటివరకు ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో నేరవేర్చలేదని పేర్కొన్నారు. ఇల్లందు అనేక అభివృద్ధి పనులన్ని చేసింది బీఆర్ఎస్‌నే అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా ఈ నాయకులు చేసిందేమి లేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు, నిరుదోగ్యులకు ఉపాధిని తీసుకోనిరండి అని

# ఆటో జీప్ క్యాబ్, డ్రైవర్లకు 12 వేల రూపాయలు ఇవ్వాలి

## బొగ్గు టిప్పర్ డ్రైవర్లకు లాభాల్లో వాటా ఇవ్వాలి

టేకులపల్లి, జనవరి 20, (ప్రభాతవార్త): టేకులపల్లి ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్, టి యుసిఐ జిల్లా ప్రథమ మహాసభ టేకులపల్లి సెంటర్లో జరుపల సుందర్ అధ్యక్షతన ఈ మహాసభలో , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం పాల్గొని మాట్లాడుతూ....ఈ దేశంలో పనిచేస్తున్నటువంటి ఆటో మోటార్ జీప్, క్యాబ్ టాక్సీ మ్యాజిక్ తదితర రంగాల డ్రైవర్లు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు గద్దెనెక్కేముందు అనేక వాగ్దానాలు చేస్తున్నారన్నారు. గద్దెనెక్కిన తర్వాత



ఎవరు కార్మికులు ప్రజలు కోసం మాట్లాడేటువంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్ సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. డ్రైవర్ల పోరాటాలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అండగా ఉంటుందని అన్నారు. టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ... ఆటో మోటార్ రంగాలు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వల్ల ఆటో క్యాబ్ జీప్ మోటార్ తదితర రంగాలు ప్యాసింజర్ ఎక్కక డ్రైవర్ల కుటుంబాలు వస్తులు ఉంటున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి గారి హామీ ప్రకారం డ్రైవర్లకు ప్రకటించిన 12,000 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ ప్రారంభానికి ముందు యూనియన్ జెండాను పాయం వెంకన్న ఆవిష్కరించారు. టియుసిఐ జిల్లా ఆఫీస్ బేరర్స్, గోనెల రమేష్, గోపాలరావు, పి సతీష్ జిల్లా నాయకులు చంద్రశేఖర్ వేల్పుల రమేష్, పిల్లి రాజేష్ దనసరి రాజేష్, టేకులపల్లి బ్రాంచ్ కార్యదర్శి గుగులోత్ మదర్ సీనియర్ డ్రైవర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## పూబల్లిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే

ఇల్లందు, జనవరి 20, (ప్రభాతవార్త): మండలంలోని పూబల్లి గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. సోమవారం పూబల్లి గ్రామ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ పూబల్లి చెరువు సమీపంలో జామాయిల్ కర్రలతో ఫెన్సింగ్, టాయిలెట్స్, రేకులతో షెడ్ల నిర్మాణం, సోలార్ లైటింగ్, రోడ్డును ఇరువైపులా అభివృద్ధి చేస్తామన్నారు. సందర్శకులకు గిరిజన వంటకాలు, నాటుకోడి పులుసు, జొన్న రొట్టెలు, లోకల్ వంటకాలను మహిళా సంఘ సభ్యులకు అప్పజెప్తామన్నారు. ఆర్గానిక్ ఫార్మింగ్ కూరగాయల సాగు, పెరటి కోళ్ల పెంపకం, స్వచ్ఛమైన పాలు, గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు పక్కనే ఉన్న కొండలకు ట్రెక్కింగ్ తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దన్ సింగ్, ఎంపీ ఓ చిరంజీవి, రాజేష్, కార్యదర్శి బాలకృష్ణ, కృష్ణవేణి, రాము, ధనుంజయ్, నరసింహారావు, బక్కయ్య తదితరులు ఉన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోండి.

. ఇల్లందు, జనవరి 20, (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, పాత రేషన్ కార్డులో పిల్లల పేర్లు జతపరచుట తదితర విషయాలపై దరఖాస్తులు చేసుకోవాలని 16వ, వార్డ్ ఇందిరమ్మ కమిటీ ఇంచార్జ్ ఉల్లింగ సతీష్ సోమవారం తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 22 తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి జగదాంబ సెంటర్ లోని వాటర్ ట్యాంక్ నందు వార్డు సభలు జరుగుతాయి అన్నారు. ఈ సభల్లో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పాఠాలు చెబుతూ ప్రాణాలు కోల్పోయిన ఉపాధ్యాయుడు...

ఇల్లందు, జనవరి 20, (ప్రభాతవార్త): బడిలో భావి భారత పౌరులను తీర్చి దిద్దుతున్న ఓ ఉపాధ్యాయుడు విద్యార్థుల కళ్ళ ఎదురుగానే ప్రాణాలు వదిలిన ఓ విషాద ఉదాంతమిది.... పట్టణంలోని జేబీఎస్ ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ బోధిస్తున్న ఉపాధ్యాయుడు పిల్లి రమేష్(49) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. పాఠశాలకు హాజరైన రమేష్ కు కొంతసేపటికే చాతిలో కొద్దిగా నొప్పి వస్తున్నదని గ్రహించినట్లుగా తెలుస్తున్నది. అయితే తీవ్రతను అంచనా వేయని రమేష్ గదిలోకి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నాడు. ఈ క్రమంలో నొప్పి తీవ్రం కావడంతో అకస్మాత్తుగా క్లాస్ రూమ్ లోనే కుప్పకూలిపోయాడు. గ్రహించిన విద్యార్థులు తోటి ఉపాధ్యాయులకు చెప్పడంతో 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. అయితే ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరిశీలించిన వైద్య సిబ్బంది అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. అనుకోని ఈ సంఘటనతో ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. కళ్ళముందే ఉపాధ్యాయుడు రమేష్ మరణించడంతో పలువురు విద్యార్థులు కంటతడి పెట్టారు. 2022 జనవరి నెలలో జేబీఎస్ పాఠశాలలో విధుల్లో చేరాడు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంలో ఎంతో కృషి చేసేవారని తోటి ఉపాధ్యాయులు తెలిపారు. రమేష్ స్వగ్రామం మహబూబాబాద్. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



## డిజిటల్ గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

ఇల్లందు జనవరి 20 (ప్రభాతవార్త)



పట్టణంలోని జెకె కాలనీ నందు నూతనంగా నిర్మించిన డిజిటల్ గ్రంథాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. 22న గ్రంథాలయం ప్రారంభం కానున్నది. గ్రంథాలయంలో అవసరమైన పరికరాలు, వస్తువులు ఉన్నాయా అని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, ఉల్లింగ సతీష్, బండి ఆనంద్, మూతి కృష్ణ, తాటి బిక్షం, శివ, సప్పిడి ప్రవీణ్, అఫ్రిద్ తదితరులు ఉన్నారు.

## ఆర్.జె.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా యెర్రా సర్వేష్ నియామకం

*కొత్తగూడెం టౌన్, జనవరి 20 - (ప్రభాతవార్త):*



కొత్తగూడెం: రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షుడిగా యెర్రా సర్వేష్ ను నియమిస్తూ సంస్థ వ్యవస్థాపకులు యెర్రా కామేష్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత 21 సంవత్సరాలుగా రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు క్రీడా పోటీలు, రక్తదానం, డాన్స్ పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలే కాకుండా కరోనాలాంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు నిత్యావసరాల పంపిణీ వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. దివంగత రాజేందర్ చిన్న తమ్ముడైన సర్వేష్ కు ఈ బాధ్యతలను అప్పగించడం జరిగిందని, గతంలో మాదిరిగానే భవిష్యత్తులో కూడా ఈ సేవా సంస్థ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆర్.జె.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా నియమితుడైన సర్వేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు స్వచ్ఛంద సేవా సంస్థలకు సహకరించాలని కోరారు. తనపై నమ్మకంతో ఆర్.జె.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు యెర్రా కామేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన రజాక్



*రుద్రంపూర్, జనవరి 20 - (ప్రభాతవార్త):*

కొత్తగూడెం కార్మిక ప్రాంతం రుద్రంపూర్ ఏరియా వర్క్ షాప్ వద్ద హెచ్ఎంటీవీ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... సింగరేణి కార్మికుల పక్షాన హెచ్ఎంటీవీ యాజమాన్యం, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ పరంగా జరుగుతున్న ప్రతి కార్యక్రమాన్ని, అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరిచే విషయంలో హెచ్ ఎం టీవీ ప్రసారాలు ఉన్నాయని, ప్రేక్షకులందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రసారాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో భవిష్యత్తులో కూడా హెచ్ఎంటీవీ యాజమాన్యం సిబ్బంది ఆయురారోగ్యాలతో ఉండాలని, హెచ్ఎంటీవీ ప్రసారాలను ప్రజలు వీక్షించాలని, అభిమానించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌస్, సతీష్, కృష్ణ, శివ, ఇస్మాయిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ అయిన రైతులు తిరిగి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి



*పాల్వంచ టౌన్, జనవరి 20 - (ప్రభాతవార్త):*

4 వ విడత రుణమాఫీ అయిన రైతులు దరఖాస్తు చేసుకొని, తిరిగి రుణాలు పొందాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... సొసైటీ నుండి 4వ విడత రుణమాఫీ క్రింద 99 మంది రైతులకు రూ. 35 లక్షల రుణమాఫీ అయిందని, తిరిగి వారు దరఖాస్తు చేసుకుంటే వారికి అదే పైకం రుణముగా ఇవ్వబడుతుందన్నారు. రైతులు సకాలంలో రుణాలు రెన్యూవల్ చేసుకొని 7 శాతం వడ్డీని వినియోగించుకోవాలని అన్నారు. సొసైటీ ద్వారా ఎంఆర్‌పీ ధరలకే ఎరువులు పంపిణీ చేస్తున్నామన్నారు. త్వరలోనే సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు నిలిపివేయనున్నామన్నారు. రైతులకు సొసైటీ ద్వారా చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన్ రెడ్డి, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసూధనరావు, మైనేని వెంకటేశ్వరరావు, భుక్యా కిషన్, సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

### మండల పర్యటనలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





*అశ్వారావుపేట రూరల్, జనవరి 20 (ప్రభాతవార్త):*

పేద ప్రజల అభ్యున్నతికి, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మొద్దులమడ, కోయరంగాపురం గ్రామ పంచాయతీలకు రూ.40లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మొద్దులమడలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 26 నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే నాలుగు పథకాల గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎటువంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, సత్యనారాయణ, రాంబాబు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## జూలూరుపాడులో ర్యాలీ మానవహారం



*జూలూరుపాడు, జనవరి 20 - (ప్రభాతవార్త):*

జాతీయ రోడ్డు భద్రత మాసో త్సవాల్లో భాగంగా సోమవారం జూలూరుపాడులో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గుండెపూడి క్రాస్ రోడ్ వద్ద మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రవి మాట్లాడుతూ... వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించి కొందరు ప్రాణాలు కోల్పోతున్నారని యూటర్న్ తీసుకునేటప్పుడు తప్పనిసరిగా ఇండికేటర్లను ఉపయోగించాలన్నారు వాహనాలకు, వాహనాలు నడిపే వ్యక్తుల కు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఎక్కువ శాతం యాక్సిడెంట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కోటేశ్వరరావు హెడ్ కానిస్టేబుల్ దయానంద్ సిబ్బంది కోటి వెంకట్ కుటుంబరావు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

*కామేపల్లి, జనవరి 20 (ప్రభాతవార్త):*

ఆరోగ్యమే మహాభాగ్యమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి భాయ్ అన్నారు. ఆరోగ్య అంశాలపై ప్రతి ఒక్కరు అవగాహన అలవర్చుకోవాలని పిలుపు నిచ్చారు. కామేపల్లి మండల పరిధిలోని గోపాలపురం, ఊట్కూరు గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరోగ్య అంశాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అట్టి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి ప్రసంగించారు. అనంతరం పోలూరి రాము జానపద కళాబృందం పల్లె సుద్దులు కళారూపాల ద్వారా వీధి నాటకం ద్వారా ఆరోగ్య అంశాలపై గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాతృశిశు మరణాల గురించి, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అదే విధంగా టీబీ, లెప్రసీ, క్యాన్సర్ వ్యాధులు, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్‌చందునాయక్, స్థానిక డాక్టర్ నెల్లూరి చందన, డెమో ఆఫీసర్ సాంబశివరెడ్డి, ఎన్‌హెచ్ఎం పద్మ, సీహెచ్‌వో సుధారాణి, హెచ్ఈవో వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ రాధాకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ జి.తిరుమలరావు, ఎఎన్ఎంలు రమణ, ఉష, ఆశా వర్కర్లు, కళాజాత బృందం, కళాకారులు పోలూరి రాము, కొచ్చర్ల గురవయ్య, కుక్కల శ్రీకాంత్, ఊట్కూరి రాంబాబు, కాలంగి లలిత తదితరులు పాల్గొన్నారు.





## ఇల్లు లేని నిరుపేదలకు న్యాయం చేయాలి



*దమ్మపేట, జనవరి 20 (ప్రభాతవార్త):*

ఇల్లు లేని నిరుపేదలకు న్యాయం చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు అమర్లపూడి రాము, గోకినేపల్లి ప్రభాకర్‌లు డిమాండ్ చేశారు. సోమవారం మాస్‌లైన్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దమ్మపేట శివారు మల్లారంలో అసంపూర్తిగా ఉన్న



డబుల్‌బెడ్‌రూమ్ గృహాల్లో ఉండటానికి ఇల్లు లేని నిరుపేదలు డేరాలు వేసుకొని నివాసం ఉంటుంటే రెవెన్యూ వారు పోలీస్‌ల సహకారంతో బలవంతంగా ఖాళీ చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం తెస్తామని న్యాయం చేస్తామని చెబుతూ ప్రభుత్వ అధికారుల చేత అలాంటి దుర్మార్గాలు చేయించడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి మల్లారం కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు తోడెం దుర్గమ్మ, పండూరి వీరబాబు, వగ్గెల ప్రసాద్, అనిల్ కుమార్, జుంజునూరి నాగరాజు, ముక్తేశ్వరి, దాసరి సుజాత, జగదీష్, నాగరాజు, నాగవల్లి, గంగాధర నాగమణి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పంచాయతీల్లో గ్రామ సభలు

*దమ్మపేట, జనవరి 20 (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పథకాల అమలుకోసం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గాను నేటి నుండి 23వ తేదీ వరకూ మండలంలోని గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ రవీ ంద్ర సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గ్రామ సభల షెడ్యూల్‌ను ప్రకటించారు. ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల గురించి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపేందుకు గాను మండల పంచాయతీ ప్రత్యేక అధికారి అధ్యక్షతన పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలు జరుగుతాయని తెలిపారు. ఈ క్రమంలో నేడు అనగా 21వ తేదీన మండలంలోని అల్లిపల్లి, కొమ్ముగూడెం, వడ్లగూడెం, బాలరాజుగూడెం, మొండివ ర్రె, శ్రీరాంపురం, గణేష్‌పాడు, గున్నేపల్లి, సీతారాంపురం, ఆర్లపెంట, పూసుకుంట, తాటిసుబ్బన్నగూడెం గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతాయని తెలిపారు. కావున ఇట్టి గ్రామ సభలకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు.

## నేడు పండితాపురం గ్రామ సభ

*కామేపల్లి, జనవరి 20 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్న గ్రామ సభలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నామినేటెడ్ డైరెక్టర్లు, గ్రామ శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళానాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సన్న వడ్ల బోనస్ కోసం రైతులు నిరీక్షణ

### వడ్లు విక్రయించి నెల దాటుతున్నా అందనివైనం -అధికారుల చుట్టూ రైతుల ప్రదక్షిణాలు





కారేపల్లి జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని పలు కొనుగోలు కేంద్రాల ద్వారా ఒడ్లు విక్రయించిన రైతులకు సన్న వడ్లకు సంబంధించి అనేకమంది రైతులకు బోనస్ రాకపోవడంతో బాధిత రైతులు నిరీక్షిస్తున్నారు. వడ్లు విక్రయించి నెల దాటుతున్న పలు కేంద్రాల్లో రైతులకు బోనస్ పడకపోవడంతో అధికారుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. గత వానాకాలం సీజనలో దొడ్డు ధాన్యానికి మార్కెట్లో ప్రభుత్వ మద్దతు ధర కన్నా క్వింటాకు రూ.మూడు, నాలుగు వందలు మాత్రమే తక్కువ ఉండటంతో ధాన్యం ఆరబెట్టి, తూర్పారపడితే ఆ మాత్రం ఖర్చు వస్తుందిలే, ఇబ్బందులు ఎందుకని చాలామంది రైతులు ప్రైవేటువ్యాపారులకే విక్రయించారు. కొందరు మాత్రమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించినా కొందరు రైతులు మాత్రమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారు. అయితే సన్న ధాన్యం విక్రయించి నెల రోజులు గడిచినా బోనస్ డబ్బులు మాత్రం కొందరికి రాలేదు. బోనస్ డబ్బుల కోసం రైతులు సింగి7ల్వడో, ఐకేపీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. రైతులు విక్రయించిన ధాన్యానికి మద్దతు ధర ప్రకారం అయిన బిల్లుగాని, బోనస్ గాని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. మండల పరిధిలోని మాదారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో 104 మంది రైతులద్వారా 6278 క్వింటాళ్ల 40 కేజీలు కొనుగోలు చేశారు. అయితే కేవలం ఈనెల 20వ తేదీ వరకు ఐదుగురు రైతులకు మాత్రమే బోనస్ ఖాతాలో పడ్డది. మిగతా రైతులందరూ ప్రతిరోజు సంబంధిత ఐకెపి సిబ్బంది అధికారులను సంప్రదిస్తూనే ఉన్నారు. ఇదేవిధంగా మండలంలోని అనేకమంది రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించిన ధాన్యానికి బోనస్ పడలేదు. పలువురు రైతులు తమకు బోనస్ డబ్బుల అందక వ్యవసాయ పెట్టుబడులకు అప్పులు తెచ్చామని, వాటికి వడ్డీ పెరుగుతుందని వాపోతున్నారు. ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తామంటేనే ప్రభుత్వానికి ధాన్యం విక్రయించామని, లేనిపక్షంలో ప్రైవేటు వ్యాపారులకు విక్రయించినా, బియ్యం చేసి విక్రయించుకున్నా ఈ పాటికి డబ్బు చేతికి వచ్చి అవసరాలకు ఉపయోగపడేదన్నారు. ఇప్పటికైనా అధికారులు రైతుల ఖాతాల్లో బోనస్ జమ చేసేలా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# వైరా మున్సిపాలిటీ సాధారణ సమావేశం





వైరా, జనవరి20,ప్రభాతవార్త:

వైరా పురపాలక సంఘం సభ్యులుగా ఎన్నికైన మీకు ఎవరికి తగ్గకుండా ఎవరితో మాట పడకఉండా పనులు చేయించాలన్న తపన ఉన్న మీకు కొన్ని పనులు కాలేదని అనుకుననది. కాలేదన్న ఆదేవన మిగిలిందని, అందరం అన్ని పనులు చేయలేము కాని మీరు ఆశించిన పనులను మీ వార్డుల్లో మీ పదవీకాలం ముఇసినా మీరు చేసినట్లుగానే నేను చేసి చూపిస్తానని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ కౌన్సిలర్లకు హామీ ఇచ్చారు. సోమవారం మున్సిపాలిటీ చివరి సాధారణ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే వార్డు సభ్యుల అభిప్రాయం తెలుసుకొని మాట్లాడారు. వైరా ప్రాజెక్ట్ గోదావరి నీళ్ళు వచ్చే ఏప్రిల్, మే నెల నుంచి వచ్చే అవకాశం ఉందని, స్వయంగా ముఖ్యమంత్రి చేత ఆ ప్రాజెక్ట్‌ను మంత్రులందరి సహకారంతో సాధించుకున్నట్లు చెప్పారు. చెరువు బజారుకు వెళ్లే రోడ్డు కాంట్రాక్టర్‌ను మార్చుమని త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. 100 పడకల ఆసుపత్రిని సమీకృత గురుకుల పాఠశాలను వైరాకు సాధించుకున్నామని ఇవన్నీ మీ పాలనతోనే సాధించుకున్నట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. అందువలన ఎవరూ అసంతృప్తితో ఉండవద్దని కోరారు. అనంతరం మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్లను కోఆప్షన్ సభ్యులను కార్యాలయ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. అనంతరం పాలకమండల సభ్యులు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌ను టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్‌కోటయ్య, సురేష్, చల్లగుండ్ల నాగేశ్వరరావు, అప్పం సురేష్, వేణు, మాదినేని సునీత, నూకల అన్నపూర్ణ, బత్తుల గీత, దారెల్లి పవిత్రకుమారి, లగడపాటి లక్ష్మీరాజ్యం, బానోతు లక్ష్మీబాయి, మరికంటి డేడికుమారి, కన్నెగంటి సునీత, కర్నాటి నందిని తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి: కౌన్సిలర్లు

### వైరా ప్రెస్‌క్లబ్‌కు 110 గజాల స్థలం ఇవ్వాలని తీర్మానం



వైరా, జనవరి20,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో 25వ సాధారణ సమావేశం మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వైరాలో షాదీఖానా ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ పూర్తి చేయాలని, 13వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ మిగిలి ఉందని వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు సమావేశంలో తెలిపారు. వార్డుల్లో సమస్యలపై సంబంధిత అధికారులు ఎమ్మెల్యే సమక్షంలో కౌన్సిలర్లు తమ అభిప్రాయాలు వెల్లడించారు. వార్డుల్లో డ్రైనేజీలు పూర్తి కాలేదని, ఐదో వార్డులో కూరగాయల మార్కెట్ రోడ్డు పూర్తి చేయాలని కౌన్సిలర్లు మాదినేని సునీత వార్డు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. లగడపాటి లక్ష్మీరాజ్యం డాక్టర్ కోటయ్య, వనమా విశ్వేశ్వరరావు, కర్నాటి నందిని, బత్తుల గీత, కౌన్సిలర్లు అందరరూ వారి వారునడ సమస్యలను ఎమ్మెల్యే వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ వార్డుల్లో పూర్తికాని పనులన్నింటిని పూర్తి చేస్తానని ఎవరు ఆవేదన చెందవద్దని కౌన్సిలర్లకు సూచించారు. వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడమే నా ముఖ్య ధ్యేయమని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. త్వరలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను పూర్తిచేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వైరా ప్రెస్‌క్లబ్‌కు 110 గజాల స్థలాన్ని ఇవ్వాలని మున్సిపాల్ సాధారణ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో మున్సిపాల్ కమీషనర్ వేణు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పాదయాత్రకు అనుమతించాలని ఆశాల వినతి



కారేపల్లి జనవరి 20 ప్రభాతవార్త:

తమ సమస్యల పరిష్కారానికి జిల్లాలో జరిగే 10 కిలోమీటర్ల పాదయాత్రలో పాల్గొనుటకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కారేపల్లి మండల పరిధిలోని ఆశా వర్కర్లు సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిఐటియు మండల కన్వీనర్ కే. నరేంద్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యాధికారి భూక్యా సురేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరుగనున్న పది కిలోమీటర్లు పాదయాత్రలో పాల్గొంటున్నామని, అందుకు వైద్యాధికారిని అనుమతి కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆశాలు వై. రాధ ,సిహెచ్ పుష్పలత, ఏ. దేవకరుణ, ఎం. కుమారి, జె .కళ్యాణి పాల్గొన్నారు.

## కారేపల్లిలో జాతీయ ఆరోగ్య మిషన్ కళాజాత

కారేపల్లి,జనవరి 20 ప్రభాతవార్త

క్తారేపల్లి మండల కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఖమ్మం జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్.హెచ్.ఎం కళాజాత కార్యక్రమం కారేపల్లి గొల్ల బజార్ పురవీధులలో సతీష్ కళాబృందం వారిచే ఆరోగ్యాల పట్ల కళారూపాల ద్వారా ఆటపాటలతో అవగాహన కల్పించారు.గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు హెచ్ఐవి పట్ల నిర్మూలన కొరకు పరిసరాల పరిశుభ్రత బాల్య వివాహాలపై అవగాహన టీవీ సుఖ వ్యాధులు బిపి షుగర్ వీటన్నిటికీ దగ్గరలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి డాక్టర్ సలహాలను సూచనలు పాటించినట్లయితే ఆరోగ్యంగా ఉండవచ్చని,భోజనం చేస్తున్న ప్రతిసారి సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సీజనల్ అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## నేటి నుండి మండలంలో గ్రామసభలు

కారేపల్లి జనవరి 20 ప్రభాతవార్త,

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు “ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల“ జారీ మెదలగు పథకాలలో భాగంగా అర్హతగల లబ్దిదారుల ఎంపిక నిమిత్తం సోమవారం గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని బజ్జీ తండా బాజీ మల్లయ్య గూడెం చిన్నమడింపల్లి గంగారం తండా దుబ్బ తండా గాదెపాడు గుట్ట కింద గుంపు గేటు కారేపల్లి నాను నగర్ తండా మోట్ల గూడెం రావోజీ తండా సూర్య తండా టేకులగూడెం వెంకటయ్య తండా గిద్ద వారి గూడెం పంచాయతీలలో సోమవారం గ్రామ సభలు జరుగుతాయి.నిర్ధారించబడిన గ్రామసభలను గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి గారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమీటీల సమక్షంలో, గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేపడతారు. గ్రామసభల నిర్వహణకు ప్రత్యేకంగా పంచాయతీల వారీగా ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయడంతో పాటు ఆయా పంచాయతీల కార్యదర్శిలు ఉంటారని ఎంపీడీవో తెలిపారు. గ్రామ సభలు జరిగే పంచాయతీల స్థానిక ప్రజలు హాజరు కావలసిందిగా కోరారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి



**వేంసూరు,జనవరి 20 ప్రభాతవార్త.**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు వేంసూరు మండల ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు,జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని,నిత్యవసర సరుకుల ధరలు పెరిగి కొనలేని పరిస్థితి ఏర్పడిందని,కోడి గుడ్డు ధర మార్కెట్ రేటు కంటే మూడు రూపాయలు అదనంగా ఉందని,అరకొర వేతనాలతో అవి కూడా సకాలంలో అందక,బిల్లులు సకాలంలో అందక అనేక రకాల ఇబ్బందులు పడి వంట చేస్తున్న కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన ప్రకారం 10000 జీతం పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని,పిఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,మధ్యాహ్న భోజన కార్మికులకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.కోడిగుడ్లు, సరుకులు,బియ్యంతో పాటు గ్యాస్ కూడా ప్రభుత్వమే సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా జావ కాసి పోస్తున్నా వాటికి ఎలాంటి బిల్లు రావట్లేదని ప్రత్యేక బిల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వీటితోపాటు మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు ఎస్సీ ఎస్టీ బీసీ పేరుతో బిల్లులు చెల్లించడం వల్ల వారి పరిస్థితి ఇబ్బందికరంగా మారిందని,బిల్లులో సమగ్రమైన సమాచారం లేకుండా అరకొరగా వేసి చేతులు దులుపుకుంటున్నారని,దీనిపై సమగ్ర లెక్కలు చూపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోరుతూ పెద్ద ఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ ఎస్.కె.రంజాన్ బి,కద్రి.రాజమ్మ, పిల్లి.బుచ్చాలు,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి లోకా. వెంకటేశ్వరరావు,బింగి.వెంకటేశ్వరరావు,సామ్రాజ్యం, లాల్ మహమ్మద్,సీతా మహాలక్ష్మి, రాధమ్మ,సూరమ్మ,నాగమణి,కనకమ్మ,మల్లమ్మ,పుల్లమ్మ,కోటయ్య,ఇందిరా,వరలక్ష్మి,మంగ,తిరుపతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులను గుర్తించి ప్రభుత్వ ఫలాలు అందేలా చేయండి

**కల్లూరు, జనవరి 20, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ ఫలాలను అందించే దిశగా ప్రతి ఒక్క అధికారి నిరంతరం కృషిచేయాలని కల్లూరు ఆర్డీఓ రాజేంద్ర గౌడ్ అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధికారుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో సంక్షేమ పథకాలపై రూపొందించబడిన సర్వేను ఆధారంగా ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు,





ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా దరఖాస్తులను పరిశీలించి వెంటనే నిరుపేదలకు అర్హులైన వారందరినీ సైతం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ నెల 21 నుండి మండలంలో ఉన్న, కల్లూరు డివిజన్ కేంద్రాల్లో ఉన్న ప్రతి ఒక మండల అధికారులు, గ్రామపంచాయితీ అధికారులు సైతం విరివిగా పాల్గొని సమయపాలన పాటించాలని, ఇది అందరి బాధ్యత అని, ఏ ఒక్కరికి సెలవు ఇవ్వడం జరగదని, విధుల పట్ల అలసత్వం వహిస్తూ ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎండిఓ చంద్రశేఖర్, ఏఓ రూప, ఎంపిఓ సురేష్, ఈజీఎస్ ఏపిఓ హేమమాలిన, కల్లూరు డిటి బాబ్జి ప్రసాద్, కల్లూరు మండలంలోని 27 శాఖల అధికారులు, గ్రామ పంచాయితీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలుపై ఆర్డీఓ రాజేంద్ర గౌడ్ సమీక్ష



**తల్లాడ, జనవరి 20, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 21 నుంచి 23 వరకు చేపట్టిన పథకాల అమలుపై కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేంద్ర గౌడ్ సమీక్షించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు ఆరోపణలకు తావు లేకుండా పథకాలను సమర్ధవంతంగా అర్హులకందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు పూర్తి సమాచారంతో గ్రామసభలకు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి తహశీల్దార్ ఏ.వనజ, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సర్కార్

**కామేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:**

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మండల కాంగ్రెస్ నాయకులు, పింజరమడుగు మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య స్పష్టం చేశారు.మండల పరిధిలోని తాళ్ళగూడెంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలను పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.పదేళ్ళలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డులు, పెన్షన్ ఇచ్చారా..? అనిసూటిగా ఆయన ప్రశ్నించారు.బీఆర్ఎస్ పాలనలో దేశంలోనే ఆత్మహత్యలో తెలంగాణ అగ్రభాగాన ఉన్నప్పుడు హరీష్‌రావు, కేటీఆర్ నోరు మెదపలేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారని, వారిని ప్రజలు నమ్మబోరన్నారు.స్దానిక సంస్ధల ఎన్నికలలో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు,పార్టీ శ్రేణు

లకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం తీసుకున్న ప్రతి కార్యచరణకు అడ్డంకులు సృష్టించి రాద్దాంతం చేస్తున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ అంటే తెలంగాణ రాద్దాంత సమితి,రాక్షస సమితి అని పదేళ్ళలో చేసిన పనులకు రూ.80వేల కోట్లు బిల్లులు చెల్లించక రూ.7లక్షల అప్పులు చేశారని ఆరోపించారు.కేసీఆర్ ఫాంహౌస్‌కి పరిమితమై పాలన చేసి ఇప్పుడు ఏడాదిగా అసెంబ్లీకి కూడా రావడం లేదన్నారు.రేషన్‌కార్డుల ధరఖాస్తు నిరంతరం ప్రక్రియని గ్రామ సభలో ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు.రేషన్ బియ్యంతో పాటు 3,4 నిత్యావసర సరుకులు కూడా పౌరసరఫరాల శాఖ ద్వారా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.పదేళ్ళలో చేసిన అభివృద్ధి కన్న ఎక్కువ ఏడాదిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసి చూపిందని లక్ష్మయ్య పేర్కొన్నారు.





**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## మధ్యాహ్న భోజనంకు మెనూ ఛార్జీలు పెంచాలి





**కల్లూరు, జనవరి 20, ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజనంకు మెనూ ఛార్జీలు పెంచాలని కోరుతూ సోమవారం ఏఐటియూసి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కోడిగుడ్డు ధర మార్కెట్‌లో రూ. 8 రూపాయలు ఉండగా, ప్రభుత్వం రూ.5లు మాత్రమే చెల్లిస్తుందని, ప్రభుత్వమే కోడి గుడ్డు సరఫరా చేయాలని, మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని, ప్రభుత్వం ఎన్నికలలో మధ్యాహ్న భోజనం కార్మికులకు నెలకు రూ.10 వేలు ఇస్తానన్న ఇచ్చిన హామీలను అమలుపరచాలని తదితర డిమాండ్ల సాధనకు ఈ నెల 27వ తేదీ మధ్యాహ్న భోజనంను ఒక రోజు బంద్ చేస్తున్నట్లు కోరుతూ ఎంఈఓ నివేదితకు కార్మికులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, దామాల దయాకర్‌రావు, కార్మికులు రమాదేవి, అప్పమ్మ, సుశీల, అలివేలు, మారెమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు అవగాహన

**కల్లూరు, జనవరి 20, ప్రభాతవార్త**



ఈ నెల 21వ తేది మంగళవారం కల్లూరు పట్టణంలోని చంద్రుపట్ల రోడ్డులో గల రమణయ్య మామిడి తోట నందు మామిడి తోటల రైతులు, మామిడి వ్యాపారస్తుల కోసం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు కల్లూరు ఉద్యానవన శాఖ అధికారి జి. నగేష్ తెలిపారు. ఈ సమావేశంలో మామిడి తోటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైరస్ నుండి ఎదుర్కొనే మెళకువలు, అధిక దిగుబడులు సాధించడం కోసం తగు సలహాలు, సూచనలు ఇస్తారని, ఈ సదవకాశాన్ని రైతులు, మామిడి తోట వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నాలుగు పథకాల అమలుపై అవగాహన సదస్సు



**పెనుబల్లి, జనవరి 20, ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సమావేశం మండల ప్రత్యేక అధికారి డి. శ్రీనివాసులు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సమావేశానికి ఆర్డిఓ కల్లూరు రాజేందర్‌గౌడ్ హాజరయ్యారు. పెనుబల్లి మండలంలో 33 గ్రామ పంచాయితీలలో 21, 22, 23 తేదీలలో గ్రామసభలను నిర్వహించి రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నాలుగు పథకాల అమలుకై గ్రామసభలు మండల ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ళ కమిటి, కోఆర్డినేషన్ డిపార్ట్‌మెంట్ సమక్షంలో గ్రామ సభలను పూర్తి చేసి నివేదికలు మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు ఆదేశించారు. మండల స్థాయి అధికారులు గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, వ్యవసాయశాఖ అధికారులు, అంగన్‌వాడీ, ఐకెపి, ఈజీఎస్ సిబ్బందులకు గ్రామసభల నిర్వహణ కార్యచరణపై అవగాహన కల్పించారు. నాలుగు పథకాల అమలుకై అర్హులైన ప్రతి ఒక్కరి పేరును నమోదు చేయాలని ఆర్డిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గంటా ప్రతాప్, ఎంపిడిఓ అన్నపూర్ణ, ఏఓ ప్రసాదరాజు, ఏపిఓ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులు ఎంపిక

### గ్రామసభ గురించి చాటింపు చేయించాలి. .ఇది మొదటి విడత మాత్రమే, విడతల వారీగా అర్హులను గుర్తించి పంపిణీ

*ముదిగొండ ప్రభాతవార్త జనవరి 20*



.రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుండి నాలుగు ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెడుతుందని తహసిల్దార్ సునీతా ఎలిజిబెత్ తెలిపారు. సోమవారం ముదిగొండ రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీధర్ స్వామి,ఎంపీఓ వాల్మీకి కిషోర్,మండల వ్యవసాయ అధికారి వేణు యాదవ్, ఏపీఎమ్ కల్పన, ఏపీఓ రంగ నాయకమ్మతో కలిసి వారు విలేకర్లతో మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 21 నుండి 24 వరకు మండలంలో గ్రామాల వారీగా గ్రామ సభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మొదట రేషన్ కార్డులు పంపిణీ రేషన్ కార్డులు పంపిణీ అనే కార్యక్రమం నిరంతరం ప్రక్రియ అని కుల గణనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారిని సర్వే చేసి మండలంలో 1,039 మొదటి లిస్ట్ లో అందించడం జరుగుతుందని తరువాత రెండవ లిస్టులో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు 2,222 మంది వారి దరఖాస్తులు పరిశీలించి మళ్ళీ రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు తరువాత 2వది రైతు భరోసా ఈ పథకం ద్వారా పంట చేసిన రైతులకు రెండు విడతల్లో సంవత్సరానికి 12 వేలు అందించడం జరుగుతుందనీ మండలంలో ఇప్పటి వరకు 303 ఎకరాలు రైతు భరోసా లో వ్యవసాయేతర భూములుగా గుర్తించినట్లు తెలిపారు మూడవది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ పథకం కింద గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కార్డు ఉండి, 2023 24 సంవత్సరంలో నెలలో కనీసం 20 రోజులు పని చేసిన కూలీలకు సంవత్సరంలో 6 వేల చొప్పున రెండు సార్లు 12,000 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు మండల వ్యాప్తంగా 1,365 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు పరిశీలించినట్లు వారిని గ్రామసభలలో ఫైనల్ చేస్తారన్నారు చివరిగా నాలుగవది ఇందిరమ్మ గృహాలు ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు అధికారులు వెళ్లి సర్వే చేయడం జరిగిందన్నారు మండల వ్యాప్తంగా15,080 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారనీ గ్రామ సభలో అర్హత కలిగిన వారికి అందించడం జరుగుతుందన్నారు అలాగే గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించాలనీ ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు పథకాలను అందించేందుకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందినీ గ్రామ సభలో పాల్గొనే ప్రతి అధికారి గ్రామ ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు గ్రామసభకు ప్రతి అధికారి సమయపాలన పాటించి గ్రామ సభలో పాల్గొనాలనీ గ్రామ సభలో అనుకోకుండా జరిగే కొన్ని సంఘటనలకు అధికారులు బాధ్యులు కావద్దన్నారు ప్రతి ఒక్కరు ఇచ్చే దరఖాస్తులను స్వీకరించాలన్నారు అధికారులు గ్రామ సభలో పాల్గొనే ప్రజలకు తప్పుడు సమాచారాన్ని ఇవ్వద్దనీ గ్రామ సభలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలన్నారు గ్రామాల్లో గ్రామసభ గురించి టంకా వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, ఏఈఓలు,గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్లు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలి



*కూసుమంచి, జనవరి 20 (ప్రభాతవార్త) :*

పాఠశాలలలో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు అందించే కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం వంట కార్మికులతో ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మార్కెట్ ధరకు అనుగుణంగా కోడిగుడ్ల ధర లేనందున విద్యార్థులకు భోజనంలో కోడిగుడ్డు అందించలేమని వారు వాపోయారు. మార్కెట్లో రూ.8లు ఒక్క గుడ్డు ఉంటే ప్రభుత్వం రూ.5లు చెల్లిస్తుందని వాపోయారు. అందుకనే ప్రభుత్వమే గుడ్లు సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలిని, వేతనం రూ.10వేలు అందించాలని సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు నెల్లూరి కోటమ్మ, మండల కృష్ణకుమారి, మండల కమిటీ సభ్యులు నందిని, సుగుణ, రాణి, రాములమ్మ, దూది, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రూ.30వేలు విలువ చేసే కుర్చీలు వితరణ



*నేలకొండపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:*

మండ్రాజుపల్లి గ్రామంకు చెందిన కోటా అనసూర్యమ్మ జ్ఞాపకార్ధం ఆమె కుమారులు వీరబాబు, రామారావు, దుర్గారావులు దాదాపు రూ.30వేలు విలువ గల 50కుర్చీలను నేలకొండపల్లి ఎంపివో సిహెచ్ శివ సమక్షంలో సోమవారం మండ్రాజుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంకు వితరణగా అందచేసారు. ఈ కార్యక్రమంలో మండ్రాజుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రామారావు, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, గ్రామ పెద్దలు నెల్లూరి అప్పారావు, తుమ్మ ఉపేందర్, తాటికొండ కన్నయ్య, తుమ్మ నాగయ్య, గుంజులూరి కృష్ణయ్య, దండా రాధా కృష్ణ, యర్రపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ ఇళ్ళ లబ్దిదారుల ఎంపిక రచ్చ, రచ్చ



*నేలకొండపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:*

ఆచార్లగూడెం గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ళ లబ్దిదారుల ఎంపిక విషయమై సోమవారం జరిగిన గ్రామసభలో అధికారులకు, లబ్దిదారులకు మద్య వాగ్వాదం నెలకొని రచ్చ రచ్చగా మారింది. గత కొద్ది రోజులుగా ఆచార్లగూడెం గ్రామం లోని డబుల్ బెడ్రూమ్ ఇళ్ళ లబ్దిదారుల ఎంపిక విషయమై అధికారులు ఏకపక్షంగా జరుపుతున్నారని గ్రామంకు చెందిన లబ్దిదారులు ఆంధోళన చేస్తున్న విషయం విధితమే. కాగా సోమవారం ఆచార్లగూడెం గ్రామం నందు స్పెషల్ డిప్యూటి కలక్టర్ ఎల్.రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో నిర్మించిన 18 డబుల్ బెడ్రూమ్ ఇళ్ళకు లబ్దిదారులను ఎంపిక చేసేందుకు ఇందిరమ్మ కమిటి సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అధికారులు సిద్దం చేసిన ఇళ్ళ లబ్దిదారుల జాబితాను గ్రామసభలో ప్రకటించారు. దీంతో గ్రామస్తులు, లబ్దిదారులు తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసారు. గ్రామంలో అర్హత ఉన్న మరి కొందరు లబ్దిదారులు ఉన్నారని, వారికి కూడా డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు కేటాయించాలని వారు డిమాండ్ చేసారు. దీంతో అధికారులకు, గ్రామంకు చెందిన లబ్దిదారులకు మద్య వాగ్వాదం నెలకొంది. ఈ వాగ్వాదం నేపథ్యంలో స్పెషల్ డిప్యూటి కలక్టర్ రమేష్ చొరవ తీసుకుని లబ్దిదారులతో ప్రత్యేకంగా చర్చించారు. లబ్దిదారుల వివరాలను ఆయన స్వయంగా నమోదు చేసుకున్నారు. మిగిలిన స్దలాలను అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలని సంభందిత ఆధికారులను ఆయన ఆధేశించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఎంపివో సిహెచ్ శివ, ఆర్ఐ అల్లం రవికుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఇందిరమ్మ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## టీచర్లపై దాడులు అరికట్టాలి..: టీఎస్‌యూటీఎఫ్



*కూసుమంచి, జనవరి 20 (ప్రభాతవార్త) :*

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై అరాచక శక్తులదాడులను అరికట్టాలని ఉపాధ్యాయసంఘాల పిలుపుమేరకు టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యాయులు నిరసన వ్యక్తంచేశారు. సోమవారం మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం జిల్లాపరిషత్ పాఠశాల తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రాములుపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రాయల వీరస్వామి, రేల విక్రమ్‌రెడ్డి, జుబేద, సంధ్యారాణి, సుజాత, పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి


*నేలకొండపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారస్‌తో మంజూరైన చెన్నారం, కొరట్లగూడెం గ్రామాలలోని సిసిరోడ్లకు సోమవారం ఆయన శంఖుస్దాపన చేసారు. చెన్నారం గ్రామం నందు రూ.62లక్షలు వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్ల నిర్మాణ పనులకు, కొరట్లగూడెం గ్రామం నందు రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంఖుస్దాపన చేసారు. ఈ సందర్బంగా ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఆయన చెప్పారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, చెన్నారం పిఏసిఎస్ అధ్యక్షుడు వందనపు నాగేశ్వరరావు, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు మామిడి వెంకన్న, జెర్రిపోతుల అంజని, చింతనిప్పు సైదులు, కొత్తపల్లి సుబ్బారావు, బచ్చలకూరి మైసయ్య, చాగంటి నారాయణ, బట్టపోతుల కిరణ్, మంకెన వెంకటేశ్వరరావు, ఎస్కే.మస్తాన్, మానుకొండ శ్రీనివాసరావు, సుల్తాన్ వీరబాబు, మానుకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శిగా జెర్రిపోతుల నియామకం

*నేలకొండపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:*



తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శిగా నేలకొండపల్లి గ్రామంకు చెందిన గౌడ సంఘం నాయకుడు జెర్రిపోతుల సత్యనారాయణ నియామకమైనారు. ఈ మేరకు సోమవారం ఖమ్మం నందు జరిగిన జిల్లా స్దాయి తెలంగాణ గౌడ సంఘం సమావేశంలో సంఘం నూతన జిల్లా కార్యదర్శి జెర్రిపోతుల సత్యనారాయణకు రాష్ట్ర గౌడ సంఘం కార్యదర్శి రవిశంకర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూగౌడ్ నియామకం పత్రాన్ని అందచేసారు. తన పై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించిన తెలంగాణ గౌడ సంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. గౌడ సంఘం అభివృద్దికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గడిది శ్రీనివాసగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కం లింగయ్యగౌడ్, డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

*నేలకొండపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:*



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం లోని తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.రాములు పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని నేలకొండపల్లి మండల టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్, పిఆర్‌టియు, ఎస్‌టియు సంఘాల బాధ్యులు తొర్తి గురవయ్య, మందడపు శ్రీనివాసరావు, రామారావు, గోవిందరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, సురేష్‌లు డిమాండ్ చేసారు. ఉపాధ్యాయుల ఆత్మస్దయిర్యాన్ని దెబ్బతీసే విధంగా దాడులు చేయడంను వారు తీవ్రంగా ఖండించారు. సోమవారం బోదులబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ఆంధోళన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు వివిద ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ**

**అర్హులెవరు ఆందోళన పడవద్దు**

**సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం/ ఖమ్మ రూరల్, జనవరి 20, ప్రభాత వార్త:**

అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, స్థానిక 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వే లో తీసుకుంటున్న సమాచారం, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటికి సంబంధించి దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్ ద్వారా పూర్తి పారదర్శకంగా సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు, విడతలుగా అర్హులైన ప్రతిఒక్కరికి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. వివిధ శాఖల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఇచ్చిన మైనింగ్ లీజులు, లే అవుట్ అనుమతులు, ఇటుకబట్టీల, మట్టి తోలకం, నాలా కన్వర్షన్ తదితర అనుమతుల క్రాస్ చెక్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో తమ పేరు లేదని, తమ వద్దకు సర్వే కు రాలేదని ఆందోళన వద్దని, ఇటువంటి వారు గ్రామ/వార్డు సభల్లో, ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేయాలని ఆయన అన్నారు. ఇట్టి దరఖాస్తుల పరిశీలన చేసి, అర్హులకు లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. గ్రామ సభల్లో సర్వే ప్రకారం లబ్ధిదారుల ప్రాథమిక జాబితా ప్రదర్శించడం జరుగుతు ందని, అభ్యంతరాల స్వీకరణ, మిస్ అయిన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సిం హారావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వ్యవ సాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వార్డ్ ఆఫీసర్ అర్చన, అధికారులు, తదితరులు ఉన్నారు.

## జెఈఈ మెయిన్స్, బి.ఆర్క్ మొదటి విడత పరీక్ష కేంద్రాల ఏర్పాట్లు పూర్తి

**ఈనెల 22 నుంచి పరీక్షలు ప్రారంభం**

**జిల్లా కోఆర్డినేటర్ ఆర్. పార్వతీ రెడ్డి**

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 20, ప్రభాత వార్త:**



దేశవ్యాప్తంగా ఎన్. టి. ఏ వారు నిర్వహించే జెఈఈ మెయిన్స్, బి.ఆర్క్ మొదటి విడత 2025 పరీక్షలకు గాను ఖమ్మం జిల్లాలో పరీక్ష కేంద్రాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కోఆర్డినేటర్ ఆర్. పార్వతి రెడ్డి గారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాలుగా బొమ్మ ఇంజనీరింగ్ కళాశాల, ఎస్. బి. ఐ. టి ఇంజనీరింగ్ కళాశాల, విజయ ఇంజనీరింగ్ కళాశాల, దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాల, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల, మొత్తం 5 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు వివరించారు. ఈనెల 22, 23, 24, 28, 29 తారీఖుల్లో జె.యి.యి మెయిన్స్ మరియు 30వ తారీఖున బి. ఆర్క్ పరీక్షను నిర్వహించనుండగా, విద్యార్థినీ, విద్యార్థులు 5 పరీక్ష కేంద్రాలలో హాజరు కానున్నారు. అలాగే రెండు షిఫ్టులుగా నిర్వహించే పరీక్షకు మొదటి షిఫ్ట్ ఉదయం 9గం++ల నుండి 12 గం ల వరకు రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 3 గం++ నుండి సాయంత్రం 6 గం++ ఎలా వరకు జరుగుతాయన్నారు. ఉదయం 8:30 గం లకు మధ్యాహ్నం 2:30 గం లకు పరీక్ష కేంద్రం గేట్లు మూసివేస్తారని పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలని, హాల్ టికెట్లో సూచించిన సమయం, నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ అనుసరించారని వారు వివరించారు. ఎన్.టి.ఏ. వారు నిర్వహించే ఈ పరీక్షలో ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తారని, ప్రభుత్వ గుర్తింపు కార్డు లేదా ఆధార్ కార్డుతో బొటన వేలిముద్ర అనుసంధానం చేయబడి ఉంటుందని, రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత మాత్రమే విద్యార్థి పరీక్ష వ్రాసే స్థానం నిర్దేశించబడుతుంది కాబట్టి వేరే వారు పరీక్షలు రాసే అవకాశం లేదన్నారు. ప్రతి ఒక్కరు ఆధార్ కార్డ్ / పాస్పోర్ట్ / రేషన్ కార్డ్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ట్రాన్స్పరెంట్ పెన్, అడ్మిట్ కార్డ్ బి. ఆర్క్ పరీక్షకైతే పెన్సిల్, స్కేల్, రబ్బర్, జామెంట్రీ బాక్స్, వాటర్ బాటిల్ వెంట తీసుకొని రావాలని వారు వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద పూర్తిస్థాయి ఏర్పాట్లు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సాధారణ వస్త్రాలను ధరించి మరియు కాళ్ళకు బూట్లకు బదులుగా సాధారణ చెప్పులు ధరించి, ఎన్.టి.ఏ నిబంధనలు పాటించాలన్నారు. పరీక్ష అనంతరం రఫ్ బుక్ లెట్ ను డ్రాప్ బాక్స్ లో వేయాలి అన్నారు. ప్రతి ఒక్కరూ తమ అడ్మిట్ కార్డులో సూచించిన సమయానికి రావాలన్నారు. ఈ సందర్భంగా పరీక్ష వ్రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కోఆర్డినేటర్ పార్వతీ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేటి నుంచి నగరంలో రేషన్ కార్డులో పై సర్వే

**ఖమ్మం జనవరి 20, ప్రభాతవార్త**

నేటి నుండి మూడు రోజులపాటు ఖమ్మం నగరంలోని 60 డివిజన్లో రేషన్ కార్డులపై సర్వే నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను అమల్లోకి తీసుకువచ్చేందుకు చేపట్టిన సర్వేలో భాగంగా ఈనెల 21 నుండి 22, 23 తేదీలలో అధికార యంత్రాంగం డివిజన్ల వారీగా సర్వే నిర్వహించనున్నారు. ఆయా డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు లేదా పార్కులు ఇతర ముఖ్య ప్రదేశాలలో కేంద్రాలుగా ఏర్పాటు చేసి అక్కడ లబ్ధిదారుల నుండి సర్వే నిర్వహించనున్నారు. నేటి మంగళవారం ఉదయం 8:30 కు 1వ డివిజన్ నుంచి 5వ డివిజన్ వరకు, ఉదయం11:30 నుంచి 10వ డివిజన్ వరకు సర్వే నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2:30 కు 11వ డివిజన్ నుండి 15వ డివిజన్ వరకు, సాయంత్రం నాలుగు గంటలకు 16వ డివిజన్ నుంచి 20 డివిజన్ వరకు సర్వే నిర్వహించనున్నారు. ఈనెల 22న ఉదయం 8:30 కు 21వ డివిజన్ నుంచి 25వ డివిజన్ వరకు, ఉదయం 11:30 నుంచి 26వ డివిజన్ నుండి 30వ డివిజన్ వరకు అదేవిధంగా మధ్యాహ్నం రెండున్నరకు 31వ డివిజన్ నుంచి 35వ డివిజన్ వరకు , సాయంత్రం నాలుగు గంటలకు 36వ డివిజన్ నుంచి 41 డివిజన్ పరిధిలో సర్వే కొనసాగుతుంది. ఈనెల 23న ఉదయం 8:30 కు 41వ డివిజన్ నుంచి 45వ డివిజన్ పరిధిలో అదేవిధంగా ఉదయం 11:30 నుండి 46వ డివిజన్ నుండి 50 వ డివిజన్ వరకు, మధ్యాహ్నం రెండున్నర నుండి 51వ డివిజన్ నుంచి 55వ డివిజన్ వరకు, సాయంత్రం నాలుగు గంటలకు 56వ డివిజన్ నుంచి 60వ డివిజన్ పరిధిలో సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది, డివిజన్ పరిధిలోని జవాన్లు ఈ సర్వేలో పాల్గొన్న ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, పార్కులు , ఇతర ముఖ్యమైన ప్రాంతాలలో కేంద్రంగా ఏర్పాటు చేసుకొని అక్కడ లబ్ధిదారుల నుండి సర్వే నిర్వహించనున్నారు.



## కన్నుల పండుగగా రామయ్య నిత్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో సోమవారం నిత్య కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4:30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి రామయ్యకు సుప్రభాత సేవ ఆరాధన, సేవా కాలం, నిత్య బలిహరణ, నిత్య హోమాలు నిర్వహించారు అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఉత్స వమూర్తులను ప్రత్యేకంగా అలంకరి ంచిన నిత్య కళ్యాణ మండపంఅయిన బేడా మండపంలో వుంచి ముందుగా విశ్వక్సేన ఆరాధన పుణ్య వచనం చేశారు. అనంతరం అర్చక స్వాము లు వేదమంత్రోచ్ఛరణలు నడుమ రామయ్యకు నిత్య కళ్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. తదుపరి సువర్ణ తులసి దళాలతో సహస్ర నామ ర్చన నిర్వహించారు. పదుల సంఖ్యలో దంపతులు నిత్య కళ్యాణం లో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధ లతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామివారి అంతరాల య దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఆదివాసీల చట్టాలను పటిష్టంగా అమలు పరచాలి

**ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో**

**భారీ ర్యాలీ, ఐటిడిఏ పీవోకు వినతి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏ(భద్రాచలం, ఉట్నూర్, ఏటూర్‌నగరం)ల ముందు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించాలని పిలుపులో భాగంగానే సోమవారం భద్రాచలం కేంద్రంలో హనుమాన్ పార్కు( బ్రిడ్జి సెంటర్ )నుంచి ఐటీడీఏ కార్యాలయం భద్రాచలం వరకు ర్యాలీగా వచ్చి అనంతరం పిఓ ఐటీడీఏ రాహుల్‌కు వినతి పత్రం సమర్పించారు. ఆ వినతిపత్రంలో తెలంగాణ రాష్ట్రంలో జీవో నెంబర్ 3, దాని అనుబంధ జీవోలను కలిపి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు 100 రిజర్వేషన్ తో ఒక చట్టం చేయాలని, తెలంగాణ ప్రాంతంలోని ఏజెన్సీ లో 1/ 70, ఆర్వోఎఫ్ఆర్ చట్టాలను పటిష్టంగా అమలుపరుస్తూ సర్వే చేసిన ప్రతి ఆదివాసికి పోడుభూమి హక్కు పత్రం ఇచ్చి ఆదివాసీలను సొంత సాగుదారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టం పటిష్టంగా అమలు చేయాలి పంచాయతీరాజ్ చట్టం ని రద్దు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏకలవ్య మోడల్ సెంట్రల్ స్కూల్స్ లలో 90 ఆదివాసి విద్యార్థినీ విద్యార్థుల చేతనే అడ్మిషన్‌లు భర్తీ చేయాలని, ఆదివాసీలు సాగు చేస్తున్న భూములలో అందరికీ ఉచిత బోర్వెల్స్, కరెంట్ సబ్సిడీ కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని, మొదలగు డిమాండ్‌లను వినతిపత్రంలో నమోదు చేశారు. సానుకూలంగా స్పందించిన ఐటిడిఏ పీవో ఇచ్చిన అర్జీలు అన్నింటిని తన దగ్గర ఉన్నంత మేరకు పరిష్కరిస్తానని, ప్రభుత్వం ద్వారా అయ్యే పనులను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతి అధ్యక్షులు దాట్ల నాగేశ్వరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, రాష్ట్ర కోశాధికారి కొరస వెంకటేశ్వర్లు, రాష్ట్ర జాయి ంట్ సెక్రెటరీ ఈసాల సురేష్, రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పాల్గొనగా, కార్యక్రమానికి ఏటీఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు జయ బాబు, రాష్ట్ర కార్యదర్శి సవలం వీరస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సత్య నారాయణ, అదేవిధంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్ర ˇయ్య దొర, భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సొం దే మల్లు దొర తదితరులు సంఘీభావం తెలియజేశారు.

# గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించండి...



**కామేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలంలో మంగళవారం నుండి గురువారం వరకు గ్రామ సభలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్,ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి కోరారు.గ్రామ సభల నిర్వహణపై స్దానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయితీ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయితీ కార్యదర్శులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.గ్రామ సభలో ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ 4పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఆయా పథకాలకు అర్హులైన వారిని గ్రామ సభలలో ఎంపిక చేయాలని కోరారు.అర్హులైన వారి నుండి ధరఖాస్తులను కూడా స్వీకరించాలన్నారు.దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అన్నారు.ఈ సమావేశంలో ఏవో బి.తారాదేవి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, పంచాయితీ స్పెషలాఫీసర్‌లు డి.రమేష్, బి.విజయ్‌కుమార్, బి.సతీష్, మండల పరిషత్ సూపరిండెంట్ టీ.నరేందర్,ఆర్ఐలు సక్రునాయక్,విజయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు



**ఇల్లందు, అర్బన్ జనవరి 20, ప్రభాతవార్త :**
యువత గంజాయి, మత్తు పదార్ధాలకు బానిసలు కావద్దని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను కోరారు. సోమవారం జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు బొజ్జాయిగూడెంలో కార్డన్ సెర్చ్ నిర్వహించి, 65 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలను సీజ్ చేసి వాటి వాహన పత్రాలను తనిఖీ చేసి జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్బంగా డిఎస్పి మాట్లాడుతూ రోడ్డు భద్రత, గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని కోరారు. నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా వాహన పత్రాలైన ఆర్సి, ఇన్సూరెన్స్ పత్రాలతో హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. వాహనానికి అన్ని పత్రాలు ఉంటే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సందీప్, నాగుల్ మీరా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో ఈఎన్‌టీ వైద్యుడిని నియమించండి



**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**
భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఈఎన్ టి (చెవి, ముక్కు, గొంతు) డాక్టర్‌లను 24 గంటలు అందుబాటులో ఉంచాలని ఐటీడీఏ పీవో భద్రాచలంకు సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జరిగిన ప్రజాదర్బార్‌లో సిపిఎంఎల్ మాసులైన ప్రజాపంద ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని పిఓ బీ.రాహుల్‌కు అందజేశారు. అదేవిధంగా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల పోస్టులు భర్తీ చేశారని, భర్తి చేయటం మంచి విషయమేనని, కానీ సంబంధిత డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని అందుబాటులో ఉండేటట్టు అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద భద్రాచలం డివిజన్ నాయకులు సాయన్న,నరసింహారావు, రాజు నాగేశ్వరావు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామసభలు -గ్రామసభల్లో ప్రజలు హాజరు కావాలి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోయే రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర పథకాల అర్హుల జాబితాపై ఈ నెల 21 మంగళవారం నుంచి 24 శుక్రవారం వరకు దుమ్ముగూడెం మండలంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు, ప్రజలందరూ పాల్గొని గ్రామసభలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### -గ్రామసభ నిర్వహణపై సిబ్బందికి సూచనలు

దుమ్ముగూడెం మండలంలో జరిగే గ్రామసభలపై తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ అధ్యక్షతన దుమ్ముగూడెం మండల అధికారులతో సోమవారం సమావేశమయ్యారు. గ్రామసభల నిర్వహణపై తగు సూచనలు, సలహాలను ఇచ్చారు. గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించి ప్రజలు ఇచ్చిన సూచనలు, సలహాలను స్వీకరించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రామకృష్ణ, ఏవో నవీన్‌కుమార్, ఈజీఎస్ ఏపీవో సుకన్య, దుమ్ముగూడెం మండల గిర్ధావర్‌లు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లకు ఆహ్వానం

**ఇల్లందు, అర్బన్ జనవరి 20, ప్రభాత వార్త**



202526 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాలలో ఇంటర్ మెదటి సంవత్సరానికి అడ్మిషన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ముదస్సర్ హుస్సేన్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ ప్రధమ సంవత్సరం యంపిసి, బైపిసి ఇంగ్లీష్ మీడియంలో ముస్లిం, మైనారిటీ, ఎస్సి, ఎస్టి, బిసి, ఓసి విద్యార్థులకు పరిమిత సీట్లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో కార్పొరేట్ కళాశాల ధీటుగా అత్యుత్తమ ఫలితాలు అందిస్తు, అత్యున్నతమైన లెక్చరర్లతో ఉచితంగా ఈఏపిసెట్,నీట్, జెఈఈ మెయిన్స్, ఐఐటి కోచింగ్ ఇవ్వబడునని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకోని నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికహారం కోసం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం, కాస్మోటిక్ చార్జీలు పెంచారన్నారు. ఇంటర్ మొదటి సంవత్స్నర ప్రవేశాల కోసం ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 28 వరకు [illegible] వెబ్ సైట్ లో ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అదేవిదంగా నేరుగా మైనారిటీ గురుకుల కళాశాలలో సర్టిఫికెట్లు అందచేయాలని, విద్యార్థి ఆధార్ కార్డు, ఫోటో ఇవ్వాలని కోరారు. ఇంటర్ మొదటి సంవత్స్నర యంపిసి, బైపిసిలలో 80 సీట్లకు గాను 60 ముస్లిమ్ మైనారిటీ, బీసీ 10, ఎస్సి5, ఎస్టి3, ఓసి 2 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ ముదస్సర్ హుస్సేన్, సెల్ : 9666286874, పిడి నజీముద్దీన్ సెల్ : 9866401175 లలో సంప్రదించాలని కోరారు.

## రామదాసు మండపంలో ఘనంగా రాపత్తు మహోత్సవం

*: భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త*

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో వైకుంఠఏకాదశి అధ్యయన ఉత్సవాల్లో భాగం గా రాపత్తు మహోత్సవం రామదాసు మండపంలో తహసీల్దార్ సమక్షం లో నిర్వహించారు శ్రీ సీతారామచంద్ర స్వామి వారు రుక్మిణి సత్య భామ సమేత వేణుగోపాల స్వామి వారి అలంకరణ లో భక్తులకి దర్శనం ఇచ్చారు. రాపత్తు ఉత్సవాలలో తహసీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ రామదాస మండపం (రెవెన్యూ కార్యాలయం) నందు రాపత్తు ఉత్సవం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ష్ణ్ణ దామోదర్ రావు దంపతులు మరియు తదితర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. రాపత్తు మహోత్సవాలు సోమవారం తో ముగియనుండటం తో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నేటితో ముగియనున్న వైకుంఠ అధ్యయన ఉత్సవాలు

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:*



ప్రముఖ దేవస్థానం అయిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో వైకుంఠ అధ్యయన ఉత్సవాలు ముగిసినాయి. డిసెంబర్ 31న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి 21 రోజులపాటు ఉత్సవాలలో రోజులు పాటు సాగిన అధ్యయన ఉత్సవాల్లో మొదటి పది రోజులు పగలు పత్తు సేవలుగా స్వామి వారు దశావతారాల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం తెప్పోత్సవం వైకుంఠ ద్వార దర్శనం పూర్తి చేసుకుని తిరిగి అధ్యయన ఉత్సవాల్లో రెండో భాగమైన రాపత్తు ఉత్సవాల్లో స్వామివారు వివిధ రకాల అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ ఉత్సవాలు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి మాత్రమే ఉండడం చాలా విశేషమని వైదిక సిబ్బంది తెలియజేశారు ఈ సేవలలో ప్రధానంగా స్వామివారి విశ్వరూప సేవ కన్నుల పండుగ జనవరి 26వ తేదీన ఉంటుందని ఆలయ అధికారి అయిన్న ఎల్ రమాదేవి తెలియజేశారు

## నేటి నుండి గ్రామసభలు

*బూర్గంపహాడ్, జనవరి 20,ప్రభాతవార్త;*



బూర్గంపహాడ్ మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో నీటి నుండి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జములారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీ పథకాల్లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల లో లబ్ధిదారుల వివరాలను గ్రామసభల ద్వారా లబ్ధిదారుల వివరాలను తెలియపరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామ సభల లో అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారు దరఖాస్తు చేసుకోవచ్చని సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియని ఆయన తెలియజేశారు. నేడు ఆరు గ్రామాల్లో 22వ తేదీన ఆరు గ్రామాల్లో 23వ తేదీన మూడు గ్రామ పంచాయతీల 24వ తేదీన మిగిలిన మూడు గ్రామ పంచాయతీలలో గ్రామ సభలో నిర్వహించినట్లు వెల్లడించారు. ఈనెల 26వ తేదీ నుండి ఈ పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు.



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న రాపత్తు ఉత్సవాలలో తహసీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీ రామదాస మండపం (రెవెన్యూ కార్యాలయం) నందు రాపత్తు ఉత్సవం. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసి ముమ్మర ప్రచారం

*బూర్గంపహాడ్ ,జనవరి 20,ప్రభాతవార్త:*



ఈనెల 31న జరగనున్న ఐటిసి గుర్తింపు సంఘం ఎన్నికల్లో భాగంగా ఐఎనీయుసి మిత్రపక్షాలు శుక్రవారం నుండి ఇంటింటికి ఐఎన్టియూసి అనే కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా తాళ్ళగొమ్మూరు, కోయగూడెం, ముత్యాలమ్మ పేట, సారపాక, రెడ్డిపాలెం పంచాయితీలలో ఉన్నటువంటి కార్మిక సోదరులందరికీ 13వ వేతన ఒప్పందంలో జరిగిన నష్టాలు వివరిస్తూ ఐఎన్టియూసి మిత్రపక్షాలు గెలిస్తే చేసేటటువంటి ముఖ్యమైన ఆరు గ్యారెంటీలను కార్మికులకు వివరిస్తూ ముందుకు సాగుతుందని ఐఎన్టీయూసి మిత్రపక్షాల అధ్యక్ష, కార్యదర్శులు గొనె రామారావు, యారం పిచ్చిరెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి ఐఎన్టియూసి కార్యక్రమం ఎంతో విజయవంతంగా ముందుకు సాగుతుందని కార్మికులు నుండి మంచి స్పందన వస్తుందన్నారు. ఈనెల 31న జరగబోయే ఎన్నికల్లో ఐఎన్టియూసి మిత్రపక్షాలు భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐఎన్టియూసి మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన రేగా

*అశ్వాపురంటౌన్, ప్రభాతవార్త, జనవరి20.*



మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో ముందుగా మండల బిఆర్ఎస్ నాయకులు మొగిళ్ల వీరారెడ్డి ఏర్పాటు చేసిన తేనేటి విందుకు హాజరై రామచంద్రపురం గ్రామం లో మద్ది బక్కారెడ్డి తండ్రి మద్ది శంకరయ్య దశదినకర్మకు హాజరై వారి చిత్రపటాని పూలమాలవేసి నివాళులర్పించి మరియు అదే గ్రామానికి చెందిన వ్యక్తి గత కొద్ది రోజుల క్రితం తాటి చెట్టుపై నుంచి కిందపడి రెండు కాళ్లు విరిగిన కొండా వీరయ్య ని పరామర్శించిన భద్రాద్రిజిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు. అనంతరం మల్లెలమడుగు గ్రామ పంచాయతీ ఎస్టి కాలనిలో కుంజా శ్రీను హార్ట్ స్ట్రోక్ తో మరణించారని విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం ఎస్సి కాలానికి చెందిన జినక ప్రభాకర్ అనారోగ్యంతో బాధపడుతున్నారని విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహమునకు వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన రేగా కాంతారావు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,కందుల కృష్ణఅర్జునరావు, మొగిళ్లవీరారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంపెనా శ్రీను,మేడవరపు సుధీర్,నక్కన బోయిన పాపారావు,మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, సురేష్ రెడ్డి, సురేందర్, కృష్ణ, శ్రీను, శేఖర్, డాక్టర్ బాబు, హుస్సేన్, పున్నారావు,నరేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో పట్టుబడి నిల్వ ఉన్నగంజాయి దహనం,,

*క్రైమ్ ఖమ్మం జనవరి 20 ప్రభాతవార్త :*

జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడి నెల ఉన్న గంజాయిని సోమవారం దహనం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీసు ఉన్నతాధికారులు సూచనల మేరకు నిర్వీర్యం చేశారు జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాల మేరకు ఖమ్మం కమీషనరేట్ పరిధిలోని 216 కేజీల గంజాయిని ధ్వంసం చేశారు ఖమ్మం త్రీ టౌన్ ఖానా పురం హవేలి పోలీస్ స్టేషన్ వేంసూరు వీ ఏం బంజరు వైరా ఎర్రుపాలెం మదిర బోనకల్లు కారేపల్లి, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లకు సంబంధించి 18 కేసుల్లో అట్టి గంజాయిని పట్టుకొని నిలువ చేశారు అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ అమ్మకాలు జరిపిన నేరస్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు ఈ మేరకు కమిషనరేట్ పరిధిలోని గోపాలపేట సమీపంలో ఉన్న ఏ డబ్ల్యు ఎం కన్సల్టెన్సీ బయో వేస్టేజ్ బర్నింగ్ ప్లాంట్లో కాల్చి బూడిద చేసినట్లు అడిషనల్ డీసీపీ తెలిపారు శాస్త్రీయ పద్ధతి ప్రకారం పట్టుకున్న గంజాయినిలువ ఉండకూడదని ఉద్దేశంతో దహనం చేశారు ఈ కార్యక్రమంలో సిసిఆర్బి సిఐ స్వామి ఎస్సై కొండలరావు తదితర అధికారుల సిబ్బంది పాల్గొన్నారు



## కంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహారం వితరణ

*పినపాక ప్రభాత వార్త, జనవరి 20.*

మండల పరిధిలోగల ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు కంది చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంది సుబ్బారెడ్డి సోమవారం అల్పాహారంను పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. పాఠశాలలో చదువుతున్న 34 మంది 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉత్తీర్ణత శాతం పెంపొందించే నేపథ్యంలో నిర్వహిస్తున్న ఉదయం,సాయంత్రం ప్రత్యేక తరగతులకు హాజరైయ్యే విద్యార్థులకు ఏడూళ్ళ బయ్యారం గ్రామస్థులైన మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి తమ కంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి రోజు అల్పాహారం అందించుటకు ముందుకు రావడం హర్షణీయం అని ఎంఈఓ కొమరం నాగయ్య అన్నారు.10 వ తరగతి విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని అయన ఆకాంక్షించారు. అల్పాహార కార్యక్రమాన్ని విద్యా సంవత్సరం పూర్తి అయ్యేంత వరకు కొనసాగిస్తామని ట్రస్టు నిర్వాహకులు సుబ్బారెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో సహోపాధ్యాయులు కంది చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కంది సుబ్బారెడ్డి సహకారాన్ని సేవా దృక్పథాన్ని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల పి డి వీరన్న , ఉపాధ్యాయులు కంది తిరుపతి రెడ్డి , సంతోష్,ఉపాధ్యాయ సిబ్బంది,కంది చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు జరుగుతున్నాయి జాగ్రత్త

*క్రైమ్ ఖమ్మం జనవరి 20 ప్రభాతవార్త :*

సైబర్ నేరాలు జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని శిక్షణ ఐపిఎస్ రుత్విక్ సాయి సూచించారు సోమవారం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బొమ్మ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన పెంపొందిస్తూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులనుఆందోళనలకు గురి చేయడానికి సైబర్ నేరస్థులు ఒత్తిడి చేస్తారని గుర్తు చేశారు చట్టాన్ని అమలు చేసేవారు ఎప్పుడు డబ్బు డిమాండ్ చేయరని వివరించారు ఫోన్ కాల్స్ వాట్సాప్ లో అరెస్టు వారెంట్లు జారీ చేయరని ఈ విషయం పట్లఅప్రమత్తంగా ఉండాలని కోరారు ప్రధానంగా గుర్తుతెలియని వ్యక్తులు నుండి వస్తున్న సమాచారం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచనలు సలహాలు చేశారు వ్యక్తిగత ఆర్థిక సమాచారం కొరకు అడిగే వ్యక్తులు కాల్స్ సందేశాలు నమోదని తెలిపారు ఎవరైనా సంప్రదించినట్లయితే వెంటనే సమాచారాన్ని పంచుకోవద్దని డబ్బులు చెల్లించ కూడదని అన్నారు ఏదైనా స్కామ్ జరిగినట్లయితే జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లేదా డయల్ 19 30 ఫిర్యాదు చేస్తే బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఖానాపురం హవేలీ సీఐ రడం భాను ప్రకాష్, కళాశాల చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు ,వైస్ చైర్మన్ బొమ్మ సత్య ప్రసాద్ , బొమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ జి బిక్షం , కళాశాల డీన్ కిరణ్ జ్యోతి, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్, డిప్లొమా ప్రిన్సిపల్ బిఎం రంజిత్, వివిధ అనుబంధ శాఖల ఆచార్యులబృందం సిబ్బంది పాల్గొన్నారు

